ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123137

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

నర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రజ్యోతి' హా. బా. నెం.712 – విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 310

విజయవాడ, మే 16, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

మానవుని పుట్టుక

కాలిఫోర్నియా, కాలిఫోర్నియా, మే 15—మానవ కళేబరాలపై జరిగిన పరిశోధనలు మానవ నవంబరులో మానవుని పుట్టుక 60,000 సంవత్సరాల క్రితం జరిగివుండవచ్చునని చూపిస్తున్నాయని. అంటే లోగడ అనుకున్న దానికంటె దాదాపు 30,000 సంవత్సరాలముందే మానవుని జననం జరిగి వుండగలదని అని తెలియజేస్తున్నాయని ఇక్కడ శాస్త్రవేత్తలు వెల్లడించారు. 1920, 1935 సంవత్సరాలమధ్య కనుగొన్న మానవ అస్థిపంజరాల పరిశోధనలో ఈ వివరం బట్టబయలు అయినట్టు వారు ప్రకటించారు. ఈ పరిశోధనలు మానవ చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభిస్తున్నవని కూడా వారు పేర్కొన్నారు.

సత్వర సంప్రతింపుల ద్వారా సమస్యకు పరిష్కారం

ప్రభుత్వానికి, సమ్మె చేస్తున్న రైల్వే కార్మికుల నాయకులకు రాష్ట్రపతి శ్రీ గిరి సలహా

న్యూఢిల్లీ, మే 15—

సంప్రతింపుల ద్వారా ఒక పరిష్కారం కుదుర్చుకొనడానికి ప్రభుత్వానికి, సమ్మె చేస్తున్న రైల్వే కార్మికుల నాయకులకు మధ్య సాధ్యమైనంత త్వరలో తిరిగి చర్చలు ప్రారంభం కావాలని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి కోరుతున్నట్టు తెలుస్తున్నది.

ఎమిమిది రోజులుగా జరుగుతున్న ఈ సమ్మె సమసిపోవటానికి దీని ప్రభావం తగ్గవలసి వుండగలదని, రైల్వేల కార్యకలాపాలు దెబ్బతినటం వల్ల ఆయన ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తున్నది.

శ్రీ గిరి ఈ అభిప్రాయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి, ఇతర సీనియర్ మంత్రులకు తనను కలుసుకొన్న రైల్వే ఉద్యోగుల నాయకులకు చెప్పినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుత క్లిష్టసమయంలో సమ్మెకు దిగవలదని పెక్కుమంది రైల్వే కార్మికులను ఆయన హెచ్చరించాడు కూడ. ఆయన హెచ్చరికను వారు పాటించలేదు.

ప్రభుత్వం, కార్మిక నాయకులు తమ సమస్యను దూరదృష్టితో ఎదిలి చూడాలని, ఎట్టి విధులకు వైదొలగ అవలంబించాలని శ్రీ గిరి ప్రభుత్వాన్ని, కార్మిక నాయకులను కూడా కోరినట్టు తెలుస్తున్నది.

గత కొద్ది రోజులలో రాష్ట్రపతిని కలుసుకొన్న వారిలో కాంగ్రెసుపార్టీకి ఉపనాయకుడు, సమ్మెను వ్యతిరేకిస్తున్న జాతీయ రైల్వే సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు అయిన శ్రీ ఎ. పి. శర్మ ఒకరు.

బోనస్ సమస్యపై ఇప్పుడే ఒక నిర్ణయానికి వచ్చుటకుండా బోనస్ సమితి స్థానంలో కనీస బోనస్ కనీస జీతపరిధిని పెంచటం కార్మిక మంత్రిత్వశాఖ శ్రీ గిరి సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

రైల్వే కార్మికుల కోర్కెలలో అరింటిని ప్రభుత్వం ఆమోదించినందుకు శ్రీ గిరి సంతృప్తి వ్యక్తపరుస్తూ ఈ అన్ని కోర్కెలను ఆమోదించివుంటే కార్మికులకు కలిగే ఆనక ప్రయోజనాలను గురించి అంతగా చెయ వలసినంతగా కోరినట్లు తెలుస్తున్నది.

ఈ కోర్కెలను ఆమోదించకపోవటం వల్ల కార్మికులకు 80 కోట్ల రూపాయలంమేరకు ప్రయోజనం వచ్చకూరినలదని ప్రభుత్వం పేర్కొన్నది.

రైల్వే సమ్మె పరిస్థితి

రాష్ట్రపతి శ్రీ గిరితో కాంగ్రెసు ఎం. పి.ల చర్చలు

న్యూఢిల్లీ, మే 15— కొంతమంది కాంగ్రెసు ఎం. పి. ల బృందం ఒకటి నేటి ఉదయం రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిని కలుసుకొని రైల్వే సిబ్బంది సమ్మె పరిస్థితి గురించి చర్చించారు. వారిలో పెక్కుమంది పంతకాలు చేసిన మెమొరాండాన్ని కూడా రాష్ట్రపతికి సమర్పించారు.

ఈ సమ్మె రాజకీయ ఉద్దేశాలతో కూడినదనీ, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నదనీ కాంగ్రెసు ఎం. పి. లు చెప్పారు.

ఈ పరిస్థితిని గురించి ఎప్పటికప్పుడు ప్రధానికి తెలియజేయగలనని రాష్ట్రపతి హామీ ఇచ్చినట్టు ఆ సమావేశమైనుకొన్న ఒక ఎం. పి. చెప్పాడు.

గత బోనస్‌చారంలాడు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతిని కలుసుకొనగా, వారికి కూడా ఇట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రధాని ఇందిరకు శ్రీగోరే విజ్ఞప్తి

బోనస్ చెల్లించాలని, ప్రభుత్వ రంగం సంస్థల ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని రైల్వే కార్మికులు కోర్కెలను పరిశీలించగలమని వాగ్దానం చేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి బొంబాయి నాయకుడు శ్రీ ఎస్. ఎ. గోరే విజ్ఞప్తి చేశాడు.

శ్రీమతి ఇందిరా గాంధికి శ్రీ గోరే వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు:

"బోనస్, వేతనాల సమస్యను పరిశీలించడానికి మీరు అంగీకరించినా దాని ప్రభావం వుండగలదు".

శ్రీ మధుదండావతే ప్రకటన

రైల్వే కార్మికుల సమ్మెకు పరిష్కారం కనుగొనడానికగల మార్గాల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో రాష్ట్రపతి గిరి సంప్రతింపులు జరుపుతున్నట్టు సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధుదండావతే పత్రికలకు చెప్పారు.

రైల్వే కార్మికుల సమ్మె పరిస్థితి గురించి రాష్ట్రపతి శ్రీ గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా కాదులన్నారు.

సంప్రతింపుల ద్వారా సమ్మె పరిష్కారానికి మార్గాన్వేషణ

ప్రధానికి రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, మే 15—రైల్వే సమ్మె విషయంలో సంప్రతింపులద్వారా పరిష్కారానికి మార్గాన్ని అన్వేషించాలని, రైల్వే కార్మికులు తిరిగి పనులలో చేరడానికి అనుకూలమైన పరిస్థితి కల్పించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రధాని ఇందిరా గాంధికి సలహా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ప్రధాని ఇందిరా గాంధి కేంద్రమంత్రి వర్గం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశమైన తరువాత శ్రీ జగజీవన్ రామ్, శ్రీ సత్యేంద్ర నారాయణ్ సిన్హా, శ్రీ అహమ్మద్ లతో వెంటరాగా రాష్ట్రపతి శ్రీ గిరితో 20 నిమిషాలపేపు రైల్వే సమ్మె పరిస్థితిపై చర్చించారు.

"క్రమశిక్షణ ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు"

ముస్లింలీగ్ కేరళ శాఖ ఉపాధ్యక్షుని హెచ్చరిక

కోజికోడ్, మే 15— క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై తీవ్ర చర్య తీసుకోవడం జరుగుతుందని ముస్లింలీగ్ కేరళ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ వి. అబ్దుల్లా కోయా వెల్లడించారు.

క్రమశిక్షణను అతిక్రమించేవారు ముందు తమ తప్పులు తెలుసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పార్టీ కొత్తగా ఎన్నికైన పదాధికారులు శ్రీ కోయా అన్నారు. అయితే పనా పర్యవేక్షణలోనే ఆయన పనిచేసే పనిచేయాలని పరిశీలించ వలసి అన్నారు.

షిల్లాంగ్‌లో తీవ్ర భూకంపం

షిలాంగ్, మే 15—నేటి ఉదయం 9.21 గంటలకు ఇక్కడ తీవ్రంగా భూమి కంపించడంతో ప్రజలు భయభ్రాంతులై ఇళ్ళ నుంచి బయటకు పరిగెత్తారు.

కొన్ని సెకండ్లపాటు భూమి కంపించినట్లు సెంట్రల్ సీస్మాలాజికల్ అబ్జర్వేటరీలో రికార్డు అయినది.

ఈ భూకంపంవల్ల అస్తులు నష్టపోయినట్టు గాని ప్రాణహాని సంభవించినట్టుగాని ఇంతవరకు వార్తలు అందలేదని పోలీసు అధికారులు తెలిపారు.

సంప్రతింపుల ద్వారా సమ్మె పరిష్కారానికి మార్గాన్వేషణ

నేడే కేంద్ర ట్రేడ్‌యూనియన్ నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, మే 15— రైల్వే సిబ్బంది సమ్మె సందర్భంలో తాము కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి రైల్వేయేతర సిబ్బంది సమ్మె పరిస్థితి గురించి చర్చించడానికి ఐ. ఎన్. టి. యు. సి మినహా మిగిలిన కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు, ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

కేంద్ర ట్రేడ్‌యూనియన్ నాయకుల సమావేశం రేపు జరుగుతుంది. ప్రతిపక్ష నాయకుల సమావేశం వచ్చే శుక్రవారం నాడు జరుగుతుంది.

సంప్రతింపులద్వారా రైల్వే సిబ్బంది కోర్కెల విషయంలో పరిష్కారం కనుగొనడానికి మార్గాలను అన్వేషించడం గురించి ప్రతిపక్ష నాయకుల కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకుల సమావేశంలో పరిశీలిస్తారు.

హైదరాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

హైదరాబాద్, మే 15—హైదరాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్ నేటినుంచి తిరిగి నడుపుతున్నారు.

దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ రైలు సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి రెండవ రోజు ఉదయం 9.30 గంటలకు హౌరా చేరుతుంది.

కొత్తగూడెంలో ఆర్.టి.సి. సిబ్బంది సమ్మె

కొత్తగూడెం, మే 15— నేడిక్కడ ఆర్.టి.సి. కార్మికులు రైల్వే కార్మికులకు సానుభూతిగా సమ్మె చేశారు.

బ్యాంకు ఉద్యోగులుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

కొత్తగూడెంలో కొన్ని దుకాణాలు మూసివేశారు.

సింగరేణి గని కార్మికుల సమ్మె

రైల్వే ఉద్యోగులకు సానుభూతిగా

కొత్తగూడెం, మే 15— రామగుండం ఎల్లందులోని రాష్ట్ర యూజమాన్యంలోగల సింగరేణి గని కార్మికులు నేడు రైల్వే సమ్మెకు సానుభూతిగా సమ్మె చేశారు.

నేటి సమ్మెవల్ల ఏడు లక్షల రూపాయల విలువగల 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టపడినట్టు అంతకు.

ఢిల్లీలో బంగ్లాదేశ్, భారత్‌ల తుది చర్చలు

న్యూఢిల్లీ, మే 15—ఇండియా, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు నేటి ఉదయం వివిధ ప్రధానాంశాలపై 90 నిమిషాలపేపు చర్చలు జరిపారు.

రేపు విడుదల కాగల ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో చేర్చదగిన అంశాలపై వారు సంప్రతింపులు జరిపారు.

విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్‌కు ఈ చర్చలలో ఇరిగేషన్, విద్యుత్ శక్తి మంత్రి శ్రీ కె. సి. పంత్, ప్రధాని కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధార్ తోడ్పడ్డారు. వారు గంగా నదీజలాల సంపదపై గురించి కూడా చర్చలు జరిపారు.

ఉభయదేశాల వాణిజ్య మంత్రిత్వశాఖల అధికారులు తమ చర్చలు కొనసాగించారు. రెండు దేశాల ప్రతినిధులు సంతకాలు చేయవలసివున్న ఒప్పందాలకు వారు తుదిరూపు మిచ్చినట్టు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ కమాల్ హుస్సేన్ మాస్కో పయనం

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమాల్ హుస్సేన్ సోవియట్ యూనియన్‌లో విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ఆహ్వానాన్ని పురస్కరించుకొని అయిదు రోజుల పాటు మహాద్భుత స్వాగతం జరిపే నిమిత్తం రేపు మాస్కో వెడుతున్నారు.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ ఇండియా సందర్శన సందర్భంలో ఇక్కడికి వచ్చిన డాక్టర్ కమాల్ హుస్సేన్ రేపు తమ నాయకుడు స్వదేశానికి బయలుదేరి వెళ్ళిన తర్వాత మాస్కో పయనమౌతారు.

దేశపురోభివృద్ధికి పదేళ్లపాటు సమ్మెలు, ఆందోళనలకు స్వస్తి

విజయవాడ ప్రెస్‌క్లబ్ భవనాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

విజయవాడ, మే 15— దేశపురోభివృద్ధికి పదేళ్ళపాటు సమ్మెలు, ఆందోళనలు నిర్వహించడం మానివేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం ఇక్కడ మాట్లాడారు.

శ్రీ వెంగళరావు సంస్థ, ఇతర సమస్యలను సానుభూతితో పరిశీలించగలమని ఆయన హామీ ఇచ్చారు.

ఈ రోజు క్షణికమైన మాటే ప్రధానమంటే కొరతవంటి పెక్కు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని. అయితే ఎత్తికలలో ఉద్యోగుల తొలగింపును కాదు ఎట్టి పరిస్థితులలోను అనుమతి తప్పనిసరిపుచ్చబోరాదు. విధానాలకు సమ్మెలు పరిష్కారంకాదు. పాలనవ్యవస్థ తేల్చుకోవాలి. ఇందుకు అనువుగా, అవసరమైనప్పుడు యజమానులను, కార్మికులను పిలిచి మేము చర్చలు జరుపుతాము అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఇప్పుడున్న ప్రభుత్వం ధనికుల ప్రభుత్వంకాదు. కార్మికులయెడల పక్షపాతంతో వ్యవహరించేదనని ఆయన చెప్పారు.

దేశం ఈనాడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులలో పాత్రికేయుల బాధ్యతను ఆయన గుర్తుచేస్తూ, నిష్పక్షపాతంగా కర్తవ్యాన్ని నిర్వహించాలని, సమాజంలో మంచి చెడులను ప్రజలకు వివరించాలని, దాక్ మెయిలింగ్ పద్ధతి కూడదని ఆయన హితవు చెప్పారు.

విజయవాడ ప్రెస్‌క్లబ్ భవనం, ఇతర సమస్యలను సానుభూతితో పరిశీలించగలమని ఆయన హామీ ఇచ్చారు.

ఈ రోజు క్షణికమైన మాటే ప్రధానమంటే కొరతవంటి పెక్కు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని. అయితే ఎత్తికలలో ఉద్యోగుల తొలగింపును కాదు ఎట్టి పరిస్థితులలోను అనుమతి తప్పనిసరిపుచ్చబోరాదు. విధానాలకు సమ్మెలు పరిష్కారంకాదు. పాలనవ్యవస్థ తేల్చుకోవాలి. ఇందుకు అనువుగా, అవసరమైనప్పుడు యజమానులను, కార్మికులను పిలిచి మేము చర్చలు జరుపుతాము అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఇప్పుడున్న ప్రభుత్వం ధనికుల ప్రభుత్వంకాదు. కార్మికులయెడల పక్షపాతంతో వ్యవహరించేదనని ఆయన చెప్పారు.

దేశం ఈనాడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులలో పాత్రికేయుల బాధ్యతను ఆయన గుర్తుచేస్తూ, నిష్పక్షపాతంగా కర్తవ్యాన్ని నిర్వహించాలని, సమాజంలో మంచి చెడులను ప్రజలకు వివరించాలని, దాక్ మెయిలింగ్ పద్ధతి కూడదని ఆయన హితవు చెప్పారు.

ఇండియా-బంగ్లాదేశ్ ఆర్థిక ఒప్పందం

సంతకాల కార్యక్రమం నేటికి వాయిదా

న్యూఢిల్లీ, మే 15— నేటి సాయంత్రం ఇండియా-బంగ్లాదేశ్ మధ్య ఆర్థిక సహకారం ఒప్పందంపై జరిగవలసిన సంతకాల కార్యక్రమం రేపు ఉదయానికి వాయిదా పడింది.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ రేపు ఢాకా బయలుదేరేముందు ఒప్పందంపై సంతకాలు జరగుతాయి.

శ్రీ చదలవాడ వెంకట్రావు

రాష్ట్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి శ్రీ చదలవాడ వెంకట్రావు ఈ సందర్భంగా వెలువరించిన మామిడిపండు అభిప్రాయం, ప్రెస్‌క్లబ్ స్థలం విషయం ముఖ్యమంత్రి సానుభూతితో పరిశీలించగలరని ఆశాభావం వెలిబుచ్చారు.

పత్రికలకు కేంద్రమైన ఎంతో ప్రాముఖ్యం వున్న విజయవాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎంతో అవకాశం వున్నదని, కాలవగట్టును తీర్చిదిద్దడం, పరిశుభ్రత అభివృద్ధిపరచడం ఎంతయినా అవసరమని ఆయన చెప్పారు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు

విద్యామంత్రి శ్రీ మండవ వెంకటకృష్ణారావు సమావేశమిస్తూ, ఈనాడు కోరికలయుగంగా వున్నదని, ప్రతివారు హక్కుల గురించి అడిగేవారేగాని, దాన్నంతటను పట్టించుకునే వారు లేరని అన్నారు. అవసరాలను తొలగించాలంటూనే, వీటిని పెంచుతున్నామని, కోర్కెలు కోరేముందు వసతులు చూసుకోవాలని ఆయన అన్నారు.

పనికు అధ్యక్షత వహించిన రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. టి. బాలకృష్ణ మాట్లాడుతూ, వారా పత్రికల యజమానులతో జరిపే చర్చలలో జర్నలిస్టుల సమస్యలను కూడా చేర్చాలని కోరారు.

కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యదర్శి శ్రీ దంతులూరి మధుసూదనరాజు నివేదిక సమర్పించారు. తొలుత ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ అనుమిల్లి పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు.

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ మాజీ అధ్యక్షుడు శ్రీ వి. నాగేశ్వరరావు కూడా ప్రసంగించారు.

అలహాబాదు మే 15—ఉత్తరప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పాలీగ్రామ్ జైస్వాల్ అనారోగ్యం కారణంగా నేడు మంత్రివర్గానికి రాజీనామా యిచ్చారు.

హైదరాబాద్‌లో కార్మికుల ఊరేగింపు

రాష్ట్రంలో 50వేల మంది సమ్మె చేసినటు

సి. పి. ఐ. వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 15—సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగుల నాయకులను విడుదల చేసి, మరల చర్చలు ప్రారంభించవలసిందిగా నేడు ఎన్.టి.ఆర్ హాల్ వద్ద సుమారు వ్యాపారస్థులు సమ్మె చేసిన ఉద్యోగులపట్ల సానుభూతి వ్యక్తపరిచింది.

అంతకుముందు సమ్మె చేస్తున్న ఉద్యోగులు, ఎల్. ఐ. సి. నాయకులు, బ్యాంకులు, తదితర సంస్థలవారు ఊరేగింపు జరిపారు.

సి. పి. ఐ. నగర శాఖ కార్యదర్శి శ్రీ అమోలక్ రామ్ ప్రసంగిస్తూ, సమ్మె కర్మాన్నికి కాంగ్రెసువాదులు చేస్తున్న ప్రయత్నాలను గర్హించారు.

నేటి సానుభూతి సమ్మెలో 50 వేల మంది పారిశ్రామిక కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నట్టు సి. పి. ఐ. ప్రకటించింది.

శ్రీ చైతన్య ప్రకటన

రాష్ట్ర వ్యాప్తంగా నేడు రెండు లక్షల మంది కార్మికులు సహృద్భావ సమ్మెలో పాల్గొన్నట్టు దక్షిణమధ్య రైల్వే కార్మిక నాయకుడు శ్రీ ఎ. వి. కె. చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మిక కార్యకర్తలు రైల్వే ఉద్యోగులు కృతజ్ఞులుగా వుండగలరని ఆయన చెప్పారు.

సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులపై ప్రభుత్వం జరుపుతున్న అమానవీయ చర్యలను వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ప్రజాస్వామ్యవాదులకు, పౌరహక్కుల కోసం పోరాడే వారికి ఆయన విజ్ఞప్తి చేశారు.

హింద్ మజ్దూర్ సభ నాయకుడు శ్రీ ఎం. మాధవరెడ్డి ఒక ప్రకటనలో, కార్మికోద్యమంలో నార్వతిక సమ్మె ఒక మలుపురాయి కాగలదని, ప్రభుత్వం ఇప్పటికయినా సరి నీతిని గమనించి తమ విధానాన్ని మార్చుకోవాలని కోరారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.సి. రంగారావు నేడు తమ నాయకులు కొందరిని అరెస్టు చేయడాన్ని ఖండించారు. నిజామాబాదు డిపోలో లాఠీఛార్జి జరపడాన్ని ఆయన ఖండించారు.

హైదరాబాదు, మే 15— పశ్చిమ గోదావరిజిల్లాలోని పేగేశ్వరపురం, పెలగిలేరు, చెరుకుపాడు గ్రామాలలోని మూడు నియోజకవర్గాల్లోని పరిధిలో అధికారులు గత వారంలో దాడులు జరిపి లక్ష రూపాయలకు పైగా విలువ చేసే నియోజకవర్గాన్ని స్వాధీనపరచుకొన్నారు.

రైల్వే కార్మికులకు మద్దతుగా మొత్తం దేశంలో పాక్షికంగా బంద్

న్యూఢిల్లీ, మే 15—

రైల్వే కార్మికుల సమ్మెకు మద్దతుగా దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని ఐ. ఎన్. టి. యు. సి. మినహా మిగిలిన ట్రేడ్ యూనియన్‌లు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని పెక్కు ప్రాంతాలలో సమ్మె జరిగినట్టు వార్తలు అందుతున్నాయి.

బొంబాయి, మద్రాసు, కేరళలోని కొన్ని పట్టణాలలో బంద్ జయప్రదంకాగా, మిగతాచోట్లలో పాక్షికంగా జరిగింది.

బొంబాయి, మద్రాసు నగరాలలో అక్కడి మామూలు పౌర జీవితానికి అంతరాయం కలిగింది.

వాణిజ్య, పారిశ్రామిక సంస్థలన్నీ టపీ మూసివేశారు.

కొన్ని రాష్ట్రాలు మినహా దాదాపు అన్ని రాష్ట్రాలలోను బ్యాంకు ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొనడం వల్ల బ్యాంకు వ్యవహారాలు జరగలేదు.

కలకత్తాలో సమ్మెకు ఎట్టి మద్దతు లభించలేదు. కేరళలో పాక్షికంగా సమ్మె జరిగింది. మిగతా రాష్ట్రాలలో ఈ సమ్మెను గట్టిగా పట్టించుకోనలేదు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాలు మామూలుగానే వెళ్ళాయి.

ఢిల్లీలో బాష్పవాయుప్రయోగం

దక్షిణ ఢిల్లీలో డి. టి. సి. బస్సులపై కొంతమంది రాళ్ళు రువ్వగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసులు కొంతమందిని అరెస్టు చేశారు. అయితే ఎంతమందిని అరెస్టు చేసినదీ వివరాలు తెలియలేదు.

ఐ. ఎన్. టి. యు. సి మినహా మిగిలిన ట్రేడ్ యూనియన్‌లకు చెందిన కార్మికులు పారిశ్రామిక సంస్థలకు హాజరుకాలేదు.

మార్కెట్లు లేవు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తన జిల్లాలో పరిస్థితి మామూలుగానే వున్నదని, 90 శాతం దుకాణాలు తెరవబడ్డాయని శ్రీ ఎస్.కె. విఠల్ మల్టానీ తన జిల్లాలో పరిస్థితి మామూలుగానే వున్నదని, 90 శాతం దుకాణాలు తెరవబడ్డాయని చెప్పారు.

ముగ్గురు విద్యార్థుల అరెస్టు

ఢిల్లీ రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఒక బస్సును బలవంతంగా నిలిపిన ముగ్గురు విద్యార్థులను నేటి ఉదయం అవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీవద్ద అరెస్టు చేశారు.

డి. టి. సి. బస్సుల రాకపోకలను నిలిపివేసినందుకు ఆ బస్సును అడ్డగించడం మరి విద్యార్థులు చెప్పారు.

రైళ్ళ రాకపోకలు

ఢిల్లీ ప్రాంతంలో రైళ్ళ రాకపోకలకు నేడు ఎట్టి అంతరాయం కలగలేదు ఉత్తర రైల్వే ప్రతినిధి చెప్పారు.

ఢిల్లీ సేవన్ మంచి పెక్కు మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు మామూలుగానే వెళ్ళాయి.

బన్సు రాత్రి 9.40 గంటలకు రావలసిన మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ 12 గంటలు ఆలస్యంగా నేటి ఉదయం వచ్చింది.

మద్రాసునుంచి రావలసిన జి.టి ఎక్స్‌ప్రెస్ కూడా నేటి గంటలకు ఆలస్యంగా నేడు వస్తున్నట్టు తెలుస్తున్నది.

హైదరాబాద్ నుంచి వచ్చే దక్షిణ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా వచ్చింది.

ఢిల్లీలో ఉద్యోగులు మాత్రం తమ కార్యాలయాలకు హాజరుకాలేదు. వారు తమ కార్యాలయాల ఎదుట గుమిగూడి సమ్మె చేస్తున్న రైల్వే కార్మికులకు మద్దతుగా ప్రదర్శనలు జరిపారు.

జీవిత బీమా సంస్థ, జనరల్ ఇన్సూరెన్స్ కార్యాలయాలలో చాలా మంది కార్యకర్తలు విధులకు హాజరైనారు.

బొంబాయి

గత వారం రోజులుగా తమ కార్యాలయాలకు, ఇతర కార్యకలాపాలకు హాజరుకావడానికి తిరస్కరించిన బొంబాయి నగరి ప్రజలు నేడు "బంద్" కారణంగా నిశ్చింతతో తమ పనులు చేసుకుంటున్నారు.

రోడ్లపై అక్కడక్కడ గస్తీ తిరుగుతున్న పోలీసు వ్యాన్లు, ఒకటి రెండు ప్రయివేట్ కార్లు. అంబులెన్సు మిల్కీ వ్యాన్లు మినహా ఏమీ కనిపించడంలేదు.

"బెస్టు" సంస్థ ఉద్యోగులు, బందీలో పాల్గొనడంతో బస్సుల రోడ్లపై తిరగడం లేదు.

సచివాలయంలో ఉద్యోగులు చాలా తక్కువమంది హాజరైనారు. అత్యవసర విధులందిన వారి గృహాలనుంచి తీసుకొని రావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది.

మోటి షిప్పర్ లో పని కార్మికులు 75 వేలమంది పనిలోకి వెళ్ళవలసివుండగా 60 వేలమంది మాత్రమే హాజరైనారు.

ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ కెమికల్, తదితర పరిశ్రమలలో ఉద్యోగులుచ

1974 మే 16 గురువారం	1974 మే 17 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి: తెల్ల 5.38 పూర్వాభాద్ర పూర్తి వర్జ్యం: సా 11.18 నుండి 1.01 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర వైశాఖ బహుళ ఏకాదశి: తెల్ల 4.38 పూర్వాభాద్ర ఉ 6.10 వర్జ్యం: సా 4.18 నుండి 5.59 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రమాదకరమైన సూచన

ఇప్పటి రాష్ట్ర శాసనసభలు పెక్కింటికి ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలే అయింది. మరి మూడు సంవత్సరాలకు కాని వాటి కాల పరిమితి పూర్తి కాదు.

అయినప్పుడు, కేవలం రెండే రెండేళ్ళ క్రితం ఎన్నికైన ఒక రాష్ట్ర శాసనసభను రాజకీయ కారణాలను పురస్కరించుకుని రద్దు చేయాలనడం సమంజసమా?

ఈ సూచనను ఒక ప్రతిపక్ష నాయకుడో, ఒక విద్యార్థి నాయకుడో చేసివుంటే, అది వేరే విషయం. కాని, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌వంటి సర్వోదయోద్యమ అగ్రనాయకుడు మొన్న వెల్లూరు ఆసుపత్రినుంచి ఇట్టి సూచనను చేశారు.

ఒక రాష్ట్ర శాసనసభ రద్దు కావడానికి కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులు వుండాలి. దాని కాలపరిమితి ముగిసినప్పుడు అది రద్దు అవుతుంది; ఎన్నికలు జరిగినప్పుడు అసెంబ్లీలోని ఏ రాజకీయ పక్షానికి మెజారిటీ రాక, ఏ పక్షం కూడా మంత్రివర్గాన్ని నిర్మించలేని పరిస్థితిలో అది రద్దు అవుతుంది; ప్రభుత్వ పక్షం అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయినప్పుడు, ప్రతిపక్షమైన కొత్త మంత్రివర్గాన్ని నిర్మించలేనప్పుడు అసెంబ్లీని రద్దుచేసి, కొత్త ఎన్నికలు జరుపుతారు. ఈ పరిస్థితులలోనే కాక, కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో అసెంబ్లీని తాత్కాలికంగా "సస్పెండ్" చేయవచ్చు.

అంతేకాని, ఎవరో కొందరు కోటినంత మాత్రాన, వీధులలో ఆందోళన చేసినంత మాత్రాన చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో, ప్రజాస్వామిక మాత్రానుగుణంగా ఎన్నికైన ఒక రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయడం విపరిణామాలకు దారితీయదా?

ఆ మధ్య గుజరాత్‌లో అధిక ధరలకు విరసనగా జరుగుతోరిన ఉద్యమం మంత్రివర్గ వ్యతిరేకోద్యమంగా, తుదకు అసెంబ్లీ రద్దు ఉద్యమంగా పరిణమించింది. అక్కడ అసెంబ్లీ రద్దు అయ్యేసరికి ఆ జాడ్యం బీహార్‌కుకూడా వ్రాకింది.

సరే: బీహార్ అసెంబ్లీని రద్దుచేస్తే, అది అక్కడితో ఆగుతుందని నమ్మక మేమున్నది? ఆ తరువాత మధ్యప్రదేశ్ అసెంబ్లీ, ఆ పిమ్మట మహారాష్ట్ర అసెంబ్లీ, అటు తరువాత తమిళనాడు అసెంబ్లీ.....

ఇలా ఆందోళనలకు తలవొగ్గి అసెంబ్లీలను రద్దుచేసుకుంటూపోతే, దానికి అంతు ఎక్కడిది?

అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఏదో ఒక రాజకీయపక్షానికి మెజారిటీ రావడం, తక్కిన వాటికి ఓటమి కలిగి, ఆశాభంగం చెందడం సహజమే. ఆశాభంగం చెందిన ప్రతిపక్షం, లేదా ప్రతిపక్షాలు — వాటిలో ఒక్కొక్కప్పుడు కాంగ్రెసు కూడా వుండవచ్చు — ఎన్నికలు ముగిసిన ఆరు నెలలకో, సంవత్సరానికో అసెంబ్లీ రద్దుకై ఆందోళన ప్రారంభించే ప్రమాదం ఇందువల్ల పెరగదా? అప్పుడు ఏ అసెంబ్లీకైనా సుస్థిరత్వం వుంటుందా? ఏ రాజకీయపక్షమైనా నిలకడగా అధికారంలో వుంటుందా?

ప్రజలలో అసంతృప్తికి ఎప్పుడూ ఏవో కారణాలు వుంటూనే వుంటాయి. వాటిని ఆసరాగా తీసుకుని అసెంబ్లీని రద్దుచేయాలని వీధులలో ఉద్యమాలు నడిపితే, అది మన అసెంబ్లీలకే కాదు — మన ప్రజాస్వామ్య సుస్థిరతకే, దాని పునాదులకే ప్రమాదం కలిగిస్తుందనడం నిస్సందేహం.

పాక్ రక్షణావసరాలపై చైనా నాయకులతో భుట్టో చర్చలు

న్యూఢిల్లీ, మే 14 — పాకిస్తాన్ "రక్షణ అవసరాల"పై చర్చించేందుకు శ్రీ భుట్టో నేడు చైనా నాయకులతో తర్జనభర్జన పడ్డారు. నేడు రావల్పిండికి బయలుదేరేముందు శ్రీ భుట్టో చైనా నాయకులతో అదిరోండు తర్జనలు జరిపినట్టు రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

సంప్రతింపులకు ముందు సమ్మె విరమణకు తిరస్కృతి: సమన్వయ సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 14 — సంప్రతింపులు ప్రారంభించడానికి ముందుగా సమ్మెను ఉపసంహరించాలనే షరతును రైల్వే ఎనివారల జాతీయ సమన్వయ సంఘం తోసిపుచ్చింది.

ఎన్నికల సంస్కరణను కొనసాగించడమో లేదా ప్రతిష్టంభనను తొలగించడమో ప్రధాని నిర్ణయించాలని సమన్వయ సంఘం ఒక ప్రకటనలో హెచ్చరించింది.

ఏకపక్షంగా సమ్మె పరిస్థితిని సమన్వయ సంఘం సమీక్షించింది.

సంప్రతింపుల విషయంలో ఇక ప్రభుత్వం చొరవతో వ్యవహరించకపోవడమనే ధోరణి ఏర్పడిందని పేర్కొన్నారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగిపై విధేయుల దాడి

సమన్వయ సంఘం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 15 — చీపురుపల్లి మామిడిపెంటెండెంట్ కార్యాలయంలో గుమాస్తా దక్షిణ మధ్యరైల్వే మినిస్టీరియల్ సిబ్బంది సంఘం కార్యదర్శి అయిన శ్రీ జె. రామకృష్ణమూర్తిపై ఒక్క ఉద్యోగులు పలుగురు కొట్టి, కిందకు తోసుకుపెట్టి దిగ్బంధించారని సమన్వయ సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

గాయపడిన శ్రీ మూర్తిని ఆసుపత్రిలో చేర్చినట్లు, ఆయన తిరిగి ఈనేళ సమ్మెలో చేరినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

విజయవాడ డివిజన్ సిబ్బంది హాజరు పరిస్థితి బాగా మెరుగు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 14 — విజయవాడ డివిజన్‌లో ఉద్యోగుల హాజరు సంఖ్య 75 శాతానికి పెరిగింది. నేడు డివిజన్‌లోని 24 422 మందిలోను 18 318 మంది ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. ఎలక్ట్రికల్ సెక్షన్ ప్రాజెక్టులో 1055 మందికి 022 మంది హాజరయ్యారు.

విజయవాడ డివిజన్‌లో 80 గూడ్స్ రైళ్ళు నేడు నడిచాయి. రేపు ఉదయం ఇక్కడి నుంచి మామిడి పండ్ల స్పెషల్ ఒకటి బయలుదేరుతున్నది. నేటి నుంచి హైదరాబాద్‌కు పాల వ్యాన్ ఏర్పాటు న్నారు.

శ్రీ శర్మ వ్యాఖ్యపై సోషలిస్టు పార్టీ నాయకుని విమర్శ

తిరువేంద్రం, మే 15 — కేరళలో మంత్రివర్గం మెజారిటీగా వున్నాకూడా కొనసాగలేని కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యను సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కె. చంద్రశేఖర్ నిన్న తీవ్రంగా ఖండించారు.

శ్రీనగర్‌లో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, మే 15 — ప్రధాని శ్రీమతి గాంధీ ఈ నెల 19 నుంచి రెండు రోజుల పాటు శ్రీనగర్‌లో పర్యటిస్తారు. తిరిగి 20 న ఢిల్లీ చేరతారు.

అధికార పర్యటనపై ఇక్కడ సర్క్యులేటయిన్న పేపర్ అధ్యక్షుడు రిజో బోర్డ్ పెంపొల్ పెంట ఆమె శ్రీనగర్ వెళతారు.

గత నెలలో శ్రీమతిగాంధి పైర్వేటు హోదాలో రెండు రోజులు కాశ్మీర్‌లో పర్యటించారు.

జెల్లచెరువు గ్రామంలో ఆరు బావులు

ఖమ్మం, మే 15 — తిరుమలాయిపాలెం మండలంలోని జెల్లచెరువు గ్రామంలో కొత్తగా ఆరు బోర్ వెల్స్‌కు జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. వార్ధనారాతి మొన్న ప్రారంభోత్సవంచేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో త్వరలో 2.16 లక్షల రూపాయల ఖర్చుతోగల రక్షిత నీటి పథకాన్ని అమలుజరపగలమని చెప్పారు.

ట్యూబ్‌వెల్ గంటకు అయిదు వేల గ్యాలన్ల నీటిని సరఫరాచేయగలదని ఆయన చెప్పారు.

కార్యనిర్వాహకుడు శ్రీ కె. కాంతయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

చెత్తకుప్పలో పచ్చలు పొదిగిన బంగారు నగ

బెంగుళూరు, మే 14 — అతి పేదరాలైన ఒక వృద్ధురాలికి పచ్చలు పొదిగిన బంగారు గొలుసు చెత్తకుప్పలో దొరికింది. అయితే, అది ప్రస్తుతం పోలీసుల చేతులలోకి వెళ్ళింది. ఆ గొలుసు యజమాని కోసం పోలీసులు ప్రస్తుతం చూస్తున్నారు.

గొలుసు లభించగానే, ఆ వృద్ధురాలు దుకాణాలకు వెళ్ళింది. దుకాణదారు వంద రూపాయలు ఇవ్వజూపాడు. అయితే, ఇంకా ఎక్కువ అడిగితుందనే ఆశతో కావచ్చు. ఆమె నగను తిరిగి ఇచ్చివేయమని కోరగా, పోలీసులకు పట్టిఇవ్వగలనని అతడు బెదిరించాడు. పరిణామంగా ఆమె ఎదురు ప్రశ్నించిన దుకాణం, ఇనుప గుమ్మకొడి వారిద్దరిని పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళడం జరిగింది.

పోలీసు కమిషనరు శ్రీ ఏం. ఎల్. చంద్రశేఖర్ ఏ. టి. ఐ. ప్రతినిధితో మాట్లాడుతూ, సగ 40 వేల రూపాయలు ఖరీదు చేస్తుందని, యజమానికోసం తాము ఎదురు చూస్తున్నామని చెప్పారు.

జనరల్ స్పినోలా

పోర్చుగీస్ అధ్యక్షుడుగా నేడు పదవీ స్వీకారం

లిస్బన్, మే 14 — జనరల్ అంటోనియో డి స్పినోలా పోర్చుగీస్ అధ్యక్షుడయినట్లు, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు మిలిటరీ వాళ్ళకు నేడు ప్రకటించారు.

జనరల్ స్పినోలా రేపు అధికారం స్వీకరించేవరకు ప్రభుత్వంలోని పనులన్నీ ప్రకటించడం లేదని మిలిటరీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ వైఖరికి చైనా మద్దతు

ఆ దేశంలో భుట్టో పర్యటన అనంతరం విడుదలైన సంయుక్త ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 14 — కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ వాదనకు చైనా మద్దతు లభించింది.

పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో చైనాలో జరిపిన నాలుగు రోజుల పర్యటన అనంతరం నేడు ఇస్లామాబాద్‌లో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ అంశం పేర్కొనట్లు రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం హక్కుకు చైనా తన మద్దతును పునరుద్ఘాటించినట్టు సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

ఉపఖండంలో ఇటీవల సంభవించిన నిర్మాణాత్మక పరిణామాలను పాకిస్తాన్, చైనాలు స్వాగతిస్తున్నట్లు, అయితే ప్రాంతీయ రోగాలవల్ల ఆక్రమణ తొలగించవలసిన అవసరాన్ని పేర్కొన్నట్లు సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

సంయుక్త ప్రకటనను పీకింగ్‌లో ఇదే సమయంలో విడుదల చేశారు.

సమానత్వం, సార్వభౌమత్వం, ప్రాంతీయ సమగ్రతల ప్రాతిపదికపై ఉపఖండంలో మామూలు పరిస్థితి పునరుద్ధరించడం జరిగవలసిన్న ఆకాంక్షిస్తామని శ్రీ భుట్టో చైనా నాయకులు వ్యక్తం చేసినట్టు సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

తైవాన్ విషయంలో పాకిస్తాన్ పైన చైనా ప్రకటించినట్టు రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసింది.

భుట్టో ప్రకటన

నాలుగు రోజులపాటు చైనాలో తాము జరిపిన పర్యటన ఎంతగానో ఫలప్రదమైనదని పాకిస్తాన్ ప్రధాని శ్రీ భుట్టో నేడు ఇస్లామాబాదుకు చేరుకోగానే ప్రకటించారు.

ఇస్లామాబాద్‌లో విమానాశ్రయంలో చేరిన కొందరికి ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, తమ రెండు దేశాల మధ్య స్నేహం ఆనాటి కాయేడు పెరుగుతూ వస్తున్నదని, భవిష్యత్తులో అది మరింత అభివృద్ధి కాగలదని ఆయన పేర్కొన్నట్లు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

నేటి భారతదేశంలో యువకుల పాత్ర

18వ తేదీన కేంద్ర ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 15 — నేటి భారతదేశంలో యువకుల పాత్ర అన్న అంశంపై కేంద్ర రేడియో, సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా 18 వ తేదీన ఇక్కడి యువజనుల సమావేశంలో ప్రసంగిస్తారు.

ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ కె. ఎం. జాన్ ఒక ప్రకటనలోనూ ఈ వారంలో సి. పి. సి. అధ్యక్షుడు శ్రీ పీసీమాధవన్ పెంకటనారాయణ, రవాణా శాఖ మంత్రి శ్రీ జె. పొక్కారావు, సమాచార శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలి అన్సారీ కూడా ప్రసంగించగలరని పేర్కొన్నారు.

నల్గొండ జిల్లా లఘు పరిశ్రమల సంఘం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, మే 15 — నల్గొండ జిల్లా లఘుపరిశ్రమల సంఘం జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. పరిదేవ్ అధ్యక్షతన 10 వ తేదీన ఇక్కడ సమావేశమైనది.

పెద్దఎత్తున జిల్లాను పారిశ్రామికీకరణ చేయడానికి ఈ సమితిని ఏర్పాటు చేసినట్టు కలెక్టరు చెప్పారు. దేవరకొండలో ఆయుధం పరిశ్రమను నెలకొల్పడానికి ఒకరికి ఒప్పజెప్పి మంజూరుచేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశానికి ఈ కిందివారు హాజరైనారు.

పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. శ్రీనివాసరెడ్డి మెంబర్-సెక్రటరీ, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ జె. ఏ. రావు, శ్రీ కేశవతీర్థరావు, నల్గొండ మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజా మోహనరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డి. కరీముల్లాఖాన్.

ఆదిలాబాద్‌లో పంచాయతీల పన్నుల వసూళ్ళు

ఆదిలాబాద్, మే 15 — 1973-74 లో ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 517 గ్రామ పంచాయతీలలోను 280 పంచాయతీలు నూటికి నూరు శాతం పన్నులు వసూలుచేశాయి.

ఆదిలాబాద్ సమితిలో 61 పంచాయతీలు, ఉట్నూరు సమితిలో 24 పంచాయతీలు, బాన్సరిలో 17, సిర్పూర్‌లో 36, చిన్నూరులో 40, సిరోంచలో 41, కాగజ్‌నగర్‌లో 40, చెన్నూరులో 20, బెల్లంపల్లిలో 35 పంచాయతీలు నూటికి నూరుశాతం పన్నులు వసూలుచేశాయి.

విధేయుడైన రైల్వే ఉద్యోగిపై దాడి

కొచ్చిన్, మే 14 — ఇక్కడి తిరుకొచ్చిలో రాయలరీ పిలరీగా పనిచేస్తున్న అప్పుపిళ్ళైను సాక్షి బస్ స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కొట్టినట్టు అతని చెయ్యి విరిగినట్టు పోలీసులు చెప్పారు.

అతనిని ఆసుపత్రికి చేర్చారు. అక్కడి నుంచి అతను చేతి కట్టుతో విధులకు హాజరయ్యాడు.

ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధంగా వున్న దక్షిణ రైల్వే ఉద్యోగ సంఘ వ్యవహారాలు చిత్రానికి శ్రీ పి. కె. అధ్యక్షుడు.

తమిళనాడులో మొత్తంమీద పారిశ్రామిక సంస్థలలో బంద్

కర్ణాటక, కేరళలలో పాక్షికంగా సమ్మె: బ్యాంకు, ఎల్.ఐ.సి. ఉద్యోగుల గైర్‌హాజరు

మద్రాస్, మే 15 — రైల్వే సమ్మెకు మద్దతుగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని నేడు కొన్నిచోట్ల "బంద్" జరగడం కారణంగా పారిశ్రామిక స్థంభించిపోయింది.

మద్రాసులో మొదటిసారిగా బస్‌లు ఆపివేశారు. నగరంలోని కొన్ని చోట్ల మాత్రం బస్సులు, ఆటోరిక్షాలు తిరిగాయి.

నగరంలోని గ్రాండ్ గేటు, మీటర్ గేజ్ ఉత్తర్ల్లో నేటి ఉదయం దూరప్రయాణం చేసే ఒక్క రైలు కూడా రావడంగాని, పోవడంగాని జరగలేదు.

ఉదయం 9 గంటల తర్వాత సెంట్రల్ స్టేషన్‌నుంచి కొన్ని లోకల్ రైళ్ళు మాత్రం వెళ్ళాయి.

ఎలక్ట్రిక్ రైళ్ళు మాత్రం పరిమితమైన సంఖ్యలో నడిచాయి.

మద్రాసులో ప్రభుత్వ బస్‌లు లేక పోవడంవల్ల ట్యాక్సీలకు గిరాకీ పెరిగింది. మామూలు చార్జీలకు మించి ఐదారు రెట్లు వసూలు చేస్తున్నారు.

సమ్మెకారణంగా హార్బర్‌లో అనేక స్థంభించిపోయాయి. రవాణా నిర్వహణలు జరిగా లేనందున కార్మికులు హార్బర్‌కు రాలేకపోయారని అధికారి ఒకరు అన్నారు.

నగరంలోని బ్యాంకులకు అతి తక్కువ మంది ఉద్యోగులు హాజరయ్యారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ మాత్రం మామూలుగానే నడిచాయి.

సమ్మె ప్రశాంతంగా జరిగింది. పట్టి అవాంఛనీయ సంఘటనలు జరగలేవని పోలీసు ఐ జి శ్రీ అజిత్ అన్నారు.

శ్రీ కళ్యాణసుందరం ప్రకటన

తమిళనాడులో సమ్మె "అసాధారణ విజయ"మని పి. పి. ఐ. నాయకుడు శ్రీ కళ్యాణసుందరం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆవడి, అంబత్తూరు, తిరువట్టియూర్, గిండీలలో పరిశ్రమలన్నీ పూర్తిగా మూసివేశారు. నగరంలో సిరిం స్టూడియోలు మూసివేశారని ఆయన చెప్పారు.

కోయంబత్తూరులో పౌర జీవితం స్థంభన

కోయంబత్తూరు, మే 15 — పారిశ్రామిక నగరమైన కోయంబత్తూరులో పౌర జీవితం స్థంభించిపోయింది.

ప్రయివేటు, ప్రభుత్వ వాహనాలు మొత్తం నిలిచిపోయాయి. అయితే కొద్దిగా ఆటోరిక్షాలు మాత్రం నడిచాయి.

నగరంలోని హోటళ్ళు రెస్టారెంట్లు మూసివేశారు.

బండవరి జోళిమిల్లులకు తీవ్రంగా అవరోధం జరిగినట్టు కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. పెక్కు జోళిమిల్లులు అధిక సంఖ్యలో ఉద్యోగులతో ఏర్పాటయినవి అధికార ప్రతినిధి అన్నారు. ఇంజనీరింగ్ ఎగుమతి కూడా పాక్షికంగా నడుస్తున్నట్టు వార్తలు అందాయి.

బ్యాంకులు పూర్తిగా మూసివేశారు. అయితే విద్యుత్ శక్తి, అనుపత్తి, వాల్ పనులు సక్రమంగా మాత్రం బండ్‌మంచి మినహాయించారు.

మధురైలో పాక్షికంగా సమ్మె

మధురై, మే 15 — మధురైలో పాక్షికంగా సమ్మె జరిగింది. 8 జిల్లాల మిల్లులకు గాను పాలుగు మిలులు మూసివేశారు.

ఎల్. ఐ. సి., జాతీయ బ్యాంకుల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. పాఠశాలలు, హోటళ్ళు, రెస్టారెంట్లు మామూలుగానే తెరచారు.

ప్రైవేటు బస్‌లు పూర్తిగా తిరిగాయి. అయితే, ప్రభుత్వ బస్‌లు మాత్రం కొద్దిగా నడిచాయి.

శ్రీ కరుణానిధి ప్రకటన

మద్రాసు, మే 15 — రైల్వేల సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేసిన ప్రస్తుతం కాను ఢిల్లీ వెళ్ళవలసిన అవసరం లేదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ అన్నారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, పరిష్కారానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రయత్నిస్తుండగా, తాను వెళ్ళవలసిన అవసరం లేదని అన్నారు.

కేరళలో బస్‌ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

తిరువనంతపురం, మే 15 — నేడు సమ్మె కారణంగా ప్రైవేటు, ప్రభుత్వ బస్ సర్వీసులకు అంతరాయం కలిగింది.

కొచ్చిన్‌లో సమ్మె పూర్తి విజయవంతంగా జరిగింది. పోర్టులో ఎగుమతి, దిగుమతులు స్థంభించిపోయాయి.

ఆలేయి, కలూమప్పేరా పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల హాజరు సంఖ్య పరిమితంగా వుంది. అయితే ఉద్యోగులందరిలో ప్రభుత్వ కెమికల్స్ ఫ్యాక్టరీ మాత్రం మూసివేశారు. తుంబా రాకెట్ కేంద్రంలో పూర్తిగా పని చేశారు.

తిరువనంతపురం కొచ్చిన్, కొట్టాయంలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులలో సిబ్బంది హాజరు సంఖ్య పలుచగా వుంది. కోజికోడ్‌లో ఎల్ ఐ సి బ్యాంకుల సిబ్బంది మెజారిటీ సంఖ్యలో గైర్‌హాజరయ్యారు.

కొట్టాయం, ఇడుక్కిలలో సమ్మె విజయవంతంగా జరిగింది.

రాష్ట్రం మొత్తంమీద హోటళ్ళు, రెస్టారెంట్లు, పాఠశాలలు పనిచేయలేదు. సమ్మెకు పెద్దగా ఎదురులేకపోయింది.

తిరువనంతపురంలో రైల్వేఆదాయం, పునరుద్ధరించిన కొన్ని రైళ్ళను నేడు తిరిగి నిలిపివేశారు.

కొచ్చిన్‌లో వార్తాపత్రికల మూసివేత

కొచ్చిన్‌లో "మాతృభూమి", "దేశాభిమాని", "కేరళ డైజెస్ట్" వంటి పత్రికల కార్యాలయాలలో పనిచేయు పత్రికా సంఖ్య, వార్తాపత్రికా ఉద్యోగుల సమాఖ్య ఆదేశం మేరకు పనులను బహిష్కరించారు.

తండ్రికి, దేశాభిమాని, జనయుగం వంటి పత్రికలు ప్రచురించబడలేదని నిన్ననే ప్రకటించారు.

కర్ణాటకలో పాక్షికంగా "బంద్" నిర్వహణ

బెంగుళూరు, మే 15 — కర్ణాటక రాష్ట్రం మొత్తం మీద "బంద్" పిలుపు పాక్షికంగా విజయవంతమైంది. బెంగుళూరు నగరంలో వివిధ ప్రాంతాలలో కార్మికులు నిరసనలు దిక్కరించి ప్రదర్శనలు జరిపారు.

అనేకం కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేశారు.

జాతీయ బ్యాంకులు, జీవితబీమా సంస్థలలో పెక్కు మంది గైర్‌హాజరు వెంబడి సమయానికి తీవ్ర అంతరాయం కలిగింది.

భారత ఎలక్ట్రానిక్స్ మామూలుగా నడిచేయగా, హిందూస్థాన్ ఎరోనాటిక్స్ మాత్రం స్థంభించిపోయింది.

పారిశ్రామికరంగానికి ఎట్టి ఇబ్బంది కలగలేదు. ఆటోరిక్షాలు, బస్‌లు నడిచాయి.

హుబ్లీ-ధార్వార్‌లలో సమ్మె

హుబ్లీ-ధార్వార్ పట్టణాలలో సమ్మె జరిగింది. ప్రభుత్వ రవాణా సంస్థ కార్మికులు సమ్మె చేశారు.

కోలార్ బంగారు గనులు, దావణగిరి పరిశ్రమలు, వర్తక సంస్థలు మూసివేశారు.

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య టెలి కమ్యూనికేషన్స్

పునరుద్ధరణకు వచ్చే నెలలో అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, మే 14 — టెలి కమ్యూనికేషన్స్, ప్రయాణం, వాణిజ్యం పడుపాయాల పునరుద్ధరణకు ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అధికారుల స్థాయి సమావేశం వచ్చేనెల రెండవ వారంలో జరగవచ్చు.

ఈ సమావేశం ఇస్లామాబాద్‌లో జరగవచ్చునని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఇండియా, బంగ్లాల మధ్య ఆర్థిక సహకారం

ఒప్పందం ముసాయిదాపై అంగీకారం

న్యూఢిల్లీ, మే 14 — ఇరుదేశాల మధ్య దీర్ఘకాలిక ఆర్థిక సహకారంపై ఒప్పందం ముసాయిదాలకు ఇండియా, బంగ్లాదేశ్ ప్రతినిధివర్గాలు నేడు తుది రూపమిచ్చాయి.

రెండు దేశాలమధ్య పరిహారపు గుర్తింపు కూడా ఉభయ దేశాల ప్రతినిధివర్గాల మధ్య పూర్తి అంగీకారం పొందిరింది.

ప్రతిపక్షాల, ట్రేడ్ యూనియన్‌ల సంయుక్త సభ

జాతీయస్థాయిలో ఏర్పాటుకు సన్నాహాలు

న్యూఢిల్లీ, మే 14 — రైల్వే ఎనివారల సమ్మెను వమ్ము చేయడానికి అన్ని ప్రతిపక్షాలు, కేంద్ర ట్రేడ్ యూనియన్‌ల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసే ప్రతిపాదన వున్నట్లు సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ తెలిపారు.

ఈ అంశంపై సంప్రతింపులు కొనసాగుతున్నాయి. వచ్చే 14, 17 తేదీలలో సమావేశం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. సంప్రదింపులద్వారా సమ్మెపరిష్కారానికి కృషి చేయడం సమ్మెచేస్తున్న వారికి సహాయపడడం ఈ సమావేశం లక్ష్యం.

తిరుచిరాపల్లివద్ద రైల్వే ఉద్యోగుల వాకౌట్

మద్రాసు, మే 14 — తిరుచిరాపల్లివద్ద గోల్డెన్ రాక్ రైల్వే ఉద్యోగులు విధులకు హాజరైన కార్మికులు నేడు వాకౌట్ చేశారు.

ఆరు వేల మందిలోను 4077 మంది నేడు విధులకు హాజరయ్యారని. అయితే తమ కుటుంబాలకు రక్షణ యివ్వడంలో అధికారులు విఫలం అయినందుకు నిరసనగా 4000 మంది మధ్యాహ్నం వాకౌట్ చేసినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

అయితే రక్షణ కల్పించడంలో లోపం జరిగిందన్న ఆరోపణను వారు తిరస్కరించారు.

సిరియా టెర్రరిస్టులచే ఇజ్రాయెల్ పాఠశాల స్వాధీనం

హేగ్, మే 15 — కొందరు సిరియా టెర్రరిస్టులు నేటి తెల్లవారుజామున లేదా పరిహద్దులోకల యూదుల పాఠశాలను స్వాధీనం చేసుకుని, 80 మంది పిల్లలను నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఇజ్రాయెల్ జైళ్ళలో వున్న 20 మంది అరబ్ గెరిల్లాలను విడుదల చేయాలని వత్తిడిలో ఈ 80 మంది పిల్లలను అంపివేయాలనుకు టెర్రరిస్టులు బెదిరించారు.

జువారీ నగర్ కర్నూల్ పర్యటన

హైదరాబాద్, మే 15 — ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మహబూబ్‌నగర్ జిల్లాలో వారి కర్నూలుకు మే 19న బయలుదేరి వెళతారు. ఆయన అక్కడి మెట్రిక్ పాఠశాలకు శంకుస్థాపన జరిపి, సాయంత్రం 5.30కు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అదే రాత్రికి తిరిగి రాజధానికి చేరుకుంటారు.

కల్నల్ డి. ఎస్. రాజు చరిత్ర

స్వరాజ్య సంపాదన ప్రాణాలర్పించి త్యాగధనులైన దేశభక్తులు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆంతరంగికులు. పండిత నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రిగార్ల మంత్రివర్గం పక్షాలై ఆంధ్రప్రదేశ్‌కు, భారతీయులకు కల్నల్ డాక్టరు డి. ఎస్. రాజు చేసిన సేవ చిరస్మరణీయం.

ఆయన జన్మస్థలమైన పోడూరులో కల్నల్ రాజు ప్రథమ వర్ధంతి సమీపించేనెల ఆరవ తేదీన జరుగుతుంది. ఈ సందర్భంగా కల్నల్ రాజు చరిత్రను పేర్కొంటూ గ్రంథంగా ప్రచురించ సంకల్పించాము.

డాక్టరు రాజుతో సంబంధంవున్న ఆజాద్ హింద్ పౌజ్ వీరులు, డాక్టర్లు, ప్రజానాయకులు, సహృదయులు తమకు తెలిసిన ఆయన జీవిత విశేషాలను తెలియజేసి సహకరించవలసిందిగా కోరుతున్నాము.

డాక్టరు కోమారు జానకిరామరాజు,
పోడూరు, ఎస్టేమ గోదావరి జిల్లా

విజయవాడలో సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 15 — రైల్వే ఎనివారి సమ్మెకు మద్దతుగా రాంట్ బంద్ పిలుపును పురస్కరించుకుని నేడు ఇక్కడి బ్యాంకు, సిబ్బంది, ఆర్. టి. సి. ఒక వర్గానికి చెందిన సిబ్బంది సంఘం కార్యదర్శి అయిన శ్రీ జె. రామకృష్ణమూర్తి ఒక్క ఉద్యోగులు పలుగురు కొట్టి, కిందకు తోసుకుపెట్టి దిగ్బంధించారని సమన్వయ సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

గాయపడిన శ్రీ మూర్తిని ఆసుపత్రిలో చేర్చినట్లు, ఆయన తిరిగి ఈనేళ సమ్మెలో చేరినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

విజయవాడ డివిజన్ సిబ్బంది హాజరు పరిస్థితి బాగా మెరుగు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 14 — విజయవాడ డివిజన్‌లో ఉద్యోగుల హాజరు సంఖ్య 75 శాతానికి పెరిగింది. నేడు డివిజన్‌లోని 24 422 మందిలోను 18 318 మంది ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. ఎలక్ట్రికల్ సెక్షన్

రాష్ట్రంలోని పెక్కుచోట్ల రైల్వేలకు సానుభూతిసమ్మె

విశాఖ రేవులో పనుల స్తంభన

విశాఖపట్నం. మే 15— రైల్వే ఉద్యోగుల సమ్మెకు సానుభూతి చూపుతూ నేడు దేశవ్యాప్తంగా తూ నెల 15 వ తేదీన బంద్ జరపాలని కాంగ్రెసులు చేసిన పిలుపు దృష్ట్యా విశాఖ రేవులో సుమారు 14,000 కార్మికులు నేడు సమ్మె చేసిన రేవులో ఓడ ఎగుమతి దిగుమతుల కార్యక్రమం స్తంభించిపోయింది.

మధ్యాహ్నం వరకు విశాఖపట్నం పోర్టులో ఆరో నెంబరు షెడ్ లో కొన్ని లోడు లారీలు మాత్రమే వచ్చాయి. పోర్టు ట్రస్టు కార్మికులు సమ్మెలో పాల్గొనడం వల్ల ఓడలకు సరుకు ఎత్తే కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. గోవా మిగతా ప్రాంతంలో బంద్ విజయవంతమై ఎవరూ పాత్రలు చేయలేదు.

కాన్పూర్

కాన్పూర్‌లో రిక్షాడ్రైవర్లు, స్టేట్ బ్యాంకు లతో సహా అన్ని బ్యాంకులను, హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ సంస్థను మూసివేశారు

మార్కెట్లు, మిల్లులు మొదటి షిఫ్టు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలు బంద్‌వల్ల ఎట్టి అంతరాయం కలగలేదు.

జైపూర్

జైపూర్‌లో దుకాణాలను మామూలుగా తెరిచారు. పట్టణంలో బంద్ ప్రభావం ఎమి కానరాలేదు.

అస్సాం

షిలాంగ్‌లో అస్సాం రాష్ట్ర విద్యుత్ శక్తి సంస్థ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు నేడు సమ్మెకు హాజరుకాలేదు.

అగర్తలా

భారత బంద్‌కు ప్రతిస్పందనగా విజయవంతమైన నేటికి త్రిపురలో పాక్షికంగా మామూలుగానే వుంది. ఈ త్రిపురలో అప్పుల రాక పోకలకు ఎట్టి అంతరాయం కలగలేదు.

జలంధర్

జలంధర్‌లో వాణిజ్య బ్యాంకులను తెరవలేదు. వాణిజ్యేతర కార్యాలయాలు మామూలుగానే పనిచేస్తున్నవి.

పాట్నా

భారత బంద్ ప్రభావం పాట్నాలో ఏమీ కానరాలేదు. పాట్నాలో రోడ్డు రవాణా సర్వ సధారణంగా నడుస్తున్నాయి. దిన్‌పూర్ డివిజన్‌లో రైళ్ళు రాకపోకలు మామూలుగా జరిగినట్లు వార్తలు అందాయి.

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్ బంద్ ప్రభావం ఏమీ లేదని జిల్లాలనుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయానికి వార్తలు చేరాయి.

కలకత్తా హౌరాలలో ట్రామ్‌లు బస్సులు మామూలుగా తిరుగుతున్నాయి.

పిల్లా, హౌరా స్టేషన్‌లలో ప్రయాణీకుల రద్దీ కనబడుతున్నది. రైళ్ళ రాకపోకల ఎస్థితి మరింత మెరుగుపడేటట్లు రైల్వే అధికారులు చెప్పారు.

ఇండోర్

"భారత బంద్" కారణంగా ఇందోర్‌లో బ్యాంకులు, ఇతర వాణిజ్య సంస్థలను మూసివేశారు. కొన్ని పేటి బస్సులు, ఆటో రిక్షాలు రోడ్లపై కనబడుతున్నాయి. పాత మిల్లులకు కార్మికులు మామూలుగా హాజరయారు. నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు 76 మందిని పేట అదుపు అరెస్టు చేశారు.

రైల్వే ఉద్యోగులపై పోలీసుల కఠినచర్యలు

మజ్దూర్ సంఘ నాయకుని విమర్శ

హైదరాబాదు. మే 15— భారతీయ మజ్దూర్ సంఘ్ అఖిల భారత సెక్రటరీ శ్రీ ఎన్. సత్యనారాయణ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో, పోలీసులు సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులపై కఠిన తర్కుల తీసుకొంటున్నట్టు ఆరోపించారు.

తాము రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో జరిపిన పర్యటనలో పోలీసులు రైల్వే ఉద్యోగులను ఇళ్ళనుండి బలవంతంగా తీసుకొని వెళ్ళి, వారిని మస్టరు రిజిస్టర్‌లో సంతకాలు చేసి డ్యూటీలో చేరటం బాగా వత్తిడి చేస్తున్నారని దానికి నిరాకరించిన వారిని అరెస్టు చేస్తున్నట్టు తనపరిశీలనలో శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ద్రోణాచలంలో 36 మంది రైల్వే ఉద్యోగుల అరెస్టు

కర్నూలు, మే 15—కర్నూలు జిల్లా ద్రోణాచలంలో సమ్మెలో పాల్గొంటున్న 36 మంది రైల్వే ఉద్యోగులను పోలీసులు గత రాత్రి డిఫెన్స్ రక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలోకి తీసుకున్నారు.

సంధ్యాలలో రైల్వే ఉద్యోగుల సమ్మె విరమణ

సంధ్యాల. మే 15—సంధ్యాల సేవలో రైల్వే ఉద్యోగులు సమ్మెను విరమించి డ్యూటీలో చేరారు.

బందరులో రైల్వే సమ్మెవల్ల నియ్యం రవాణా స్తంభన

బందరు మే 15— ఇక్కడి రైల్వే ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్న కారణాన ఆహార కార్పొరేషన్ పేకరించి నియ్యం నిల్వలను రైలు బ్యాగన్లలో రవాణా చేయడానికి అవకాశం లేకుండా పోయింది. అవి కార్పొరేషన్ గిడ్డంగుల బాయిలలో పేరుకుపోయి వున్నవి. ఇదివరకే గిడంగులు నియ్యం నిల్వలతో నిండిపోయి వుండడం వల్ల కొత్తగా పేకరించిన నియ్యం నిల్వలను ప్రైవేటుగా వుంచవలసిన పరిస్థితి ఎర్పడినట్టు తెలుస్తున్నది.

ఇదివరకు రోజుకు సుమారు ఎడు రైళ్ళలో నియ్యాన్ని మీదుగా నియ్యాన్ని రవాణా చేయడం జరుగుతున్నది. ఇప్పుడు ఒకేఒక రైలు మాత్రం ఇరువైపక్కల నడుస్తున్నది.

తెలంగాణా నాల్గవ తరగతి విద్యుత్ ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, మే 15—రాష్ట్ర విద్యుత్ మండలిలోని తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఒకటి నూతనంగా శ్రీ ఏ. శంకర్ అధ్యక్షతన ఎర్పడింది.

అసోసియేట్ ప్రెసిడెంటుగా శ్రీ వీరయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ వి. రామకుందర్, మహ్మద్ మహబూబ్ అలీ, ఎ. లక్ష్మయ్య, సంఘ కార్యదర్శిగా శ్రీ ఏ. ఎ. కుమార్ ఎన్నికయ్యారు.

విద్యుత్ మండలిలోని తెలంగాణా ఎన్. జి. ఓలు

హైదరాబాద్, మే 15— విద్యుత్ మండలిలోని తెలంగాణా ఎన్. జి. ఒ సంఘం అధ్యక్షుడుగా శ్రీ ఏ. ఎస్. దేశ్ముఖ్ ఎన్నికైనారు. అసోసియేట్ అధ్యక్షుడుగా శ్రీ అకిల సత్యనారాయణ. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. ఎల్. ఎన్. దారి, ఉపాధ్యక్షులుగా శ్రీ వి రామచంద్రరావు. కార్యదర్శిగా శ్రీ అశోక్ సింగ్ ఎన్నికైనారు.

మొత్తం దేశంలో పాక్షికంగా బంద్

(1 వ పేజీ తరువాయి)

పట్టణం చుట్టు ప్రక్కల పారిశ్రామిక సంస్థలు పనిచేయడంలేదు.

గోవా

మార్మగోవా హార్బర్‌లో కొంతమంది రేవు కార్మికులు సమ్మెలో పాల్గొనడంవల్ల ఓడలకు సరుకు ఎత్తే కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. గోవా మిగతా ప్రాంతంలో బంద్ విజయవంతమై ఎవరూ పాత్రలు చేయలేదు.

కాన్పూర్

కాన్పూర్‌లో రిక్షావ్యాన్లకి, స్టేట్ బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులను, హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ సంస్థను మూసివేశారు

మార్కెట్లు, మిల్లులు మొదటి షిఫ్టు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలకు బంద్‌వల్ల ఎట్టి అంతరాయం కలగలేదు.

జైపూర్

జైపూర్‌లో దుకాణాలను మామూలుగా తెరిచారు. పట్టణంలో బంద్ ప్రభావం ఎమి కానరాలేదు.

అస్సాం

షిలాంగ్‌లో అస్సాం రాష్ట్ర విద్యుత్ శక్తి సంస్థ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు నేడు సమ్మెకు హాజరుకాలేదు.

అగర్తలా

భారత బంద్‌కు ప్రతిస్పందనగా విజయవంతమైన నేటికి త్రిపురలో పాక్షికంగా మామూలుగానే వుంది. ఈ త్రిపురలో అప్పుల రాక పోకలకు ఎట్టి అంతరాయం కలగలేదు.

జలంధర్

జలంధర్‌లో వాణిజ్య బ్యాంకులను తెరవలేదు. వాణిజ్యేతర కార్యాలయాలు మామూలుగానే పనిచేస్తున్నవి.

పాట్నా

భారత బంద్ ప్రభావం పాట్నాలో ఏమీ కానరాలేదు. పాట్నాలో రోడ్డు రవాణా సర్వ సధారణంగా నడుస్తున్నాయి. దిన్‌పూర్ డివిజన్‌లో రైళ్ళు రాకపోకలు మామూలుగా జరిగినట్లు వార్తలు అందాయి.

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్ బంద్ ప్రభావం ఏమీ లేదని జిల్లాలనుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయానికి వార్తలు చేరాయి.

కలకత్తా హౌరాలలో ట్రామ్‌లు బస్సులు మామూలుగా తిరుగుతున్నాయి.

పిల్లా, హౌరా స్టేషన్‌లలో ప్రయాణీకుల రద్దీ కనబడుతున్నది. రైళ్ళ రాకపోకల ఎస్థితి మరింత మెరుగుపడేటట్లు రైల్వే అధికారులు చెప్పారు.

ఇండోర్

"భారత బంద్" కారణంగా ఇందోర్‌లో బ్యాంకులు, ఇతర వాణిజ్య సంస్థలను మూసివేశారు. కొన్ని పేటి బస్సులు, ఆటో రిక్షాలు రోడ్లపై కనబడుతున్నాయి. పాత మిల్లులకు కార్మికులు మామూలుగా హాజరయారు. నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు 76 మందిని పేట అదుపు అరెస్టు చేశారు.

సన్నకారు రైతులకు పరపతి సౌకర్యాలు

చల్లపల్లిలో మంత్రి శ్రీ వెంకటరావు ఉద్బోధ

కృష్ణా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆరవ బ్రాంచికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

చల్లపల్లి, మే 15— మొన్న రాత్రి ఇక్కడి కృష్ణా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి నా ఆరవ బ్రాంచి. రెవిన్యూ మంత్రి శ్రీ కమలాపాటి వెంకటరావు ప్రారంభోత్సవం చేస్తూ సన్నకారు రైతులకు, బలహీన వర్గాలకు, వ్యాపారస్థులకు విరివిగా పరపతి సౌకర్యాలు లభించగలవని చెప్పారు.

అవినీతి నిర్మూలించి, పరిపాలనాతీతగల పరిపాలనమ ప్రజలకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దేశం ఇప్పుడు నివక్కర పరిస్థితిలో వున్నదని, దేశరక్షణ అదుపులో పెట్టలేని పరిస్థితిలో కలదని ఆయనంగా జరుగుతున్న సమయంలో పరాయి ఎదుర్కొనవలసిన ప్రజల సహకారం ఎంతైనా అవసరమని మంత్రి చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు, పట్టణాలలోని వ్యాపారస్థులు కరివిరిగా డిపాజిట్లు యిచ్చి, అప్పుడుగనున్నవన్నీ ప్రజానీకానికి ఉపయోగపడాలని ఆయన సూచించారు.

మన ముఖ్యమంత్రి కిడ్నాప్ పథకం పరిష్కారంలో దృష్టిలో అనేక సత్రిమాలు స్థాపించడానికి కృషిచేస్తున్నారని, కేంద్రం నుంచి హెచ్చు సహాయాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

ఈ బ్యాంకును అన్ని వర్గాలవారు సక్రమంగా వినియోగించుకొనాలని ఆయన కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తన అధ్యక్షోపన్యాసంలో సహకార బ్యాంకులు విరివిగా నెలకొల్పాలని సూచించారు. స్పెషల్ ఇన్‌ఫార్జి అధ్యక్షులు ఇన్నికాలులకు పెరవేసి ముగ్ధ సహకారమని ఆయన ప్రకటించారు

అవనిగడ్డ సమితి అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామి, కానసిద్యుడు శ్రీ కమ మూరి సోమేశ్వరరావు, శ్రీ కాటూరి వు ప్రభృతులు ప్రసంగించారు.

అంతకుముందు జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ వి.డి. సుధాకర్ స్వాగతం చెప్పారు.

ప్రారంభంలో చల్లపల్లి పౌరులు మంత్రి శ్రీ పి హెచ్. వెంకటరావు, శ్రీ పి. కోటేశ్వరరావుగారు మ ప్రహ్లాదుని ఊరేగింపుతో సభాస్థలికి తీసుకొని వచ్చారు.

నాగాయతిప్పలో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

నాగాయతిప్ప. మే 15 — నాగాయతిప్ప ప్రాథమిక పాఠశాలభవనానికి రాష్ట్రమంత్రి శ్రీ పి హెచ్. వెంకటరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు. బలహీనవర్గాల పిల్లల కదుపుకు ఇతోధిక కృషి జరగాలని, దేశభవిష్యత్తు వారిపై ఆధారపడి వున్నదని, ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ వెంకటరావు ఉద్బోధించారు.

ఈ సభకు అవనిగడ్డ సందాయతి అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగించారు.

సర్పంచ్ శ్రీ కవిపీఠరకర ప్రసాద్ స్వాగతం చెప్పారు.

నాయకులను ఊరేగించారు.

మంత్రి శ్రీ పిహెచ్. వెంకటరావు ప్రభృతులు ఉన్న నాగాయలంకనుంచి మధ్యాహ్నం, వంగిగడ్డ, చోడవరం, అలగడిదీవి, గణపేశ్వరం, సాగరగొంది, గొల్లలమోదు, ఏటిమొగ కమ్మవారిపాలెం గ్రామాలను సందర్శించారు.

తాము తయారుచేసే ఆహార దాన్యాలను, చేపలను పట్టడానికు త్వరగా తరలించడానికి తగు రోడు సౌకర్యాలు లేవని మంత్రికి ఆ గ్రామాల ప్రజలు విజ్ఞప్తిని చేశారు.

ఈ ప్రాంతాలలో రోజుకు నాలుగు పిల్ల బస్సులు ఉన్నవి తయారు చేస్తున్నట్టుగా రవాణా సౌకర్యాలు లేక అది అంతా వ్యర్థమవుతున్నదని, అందువల్ల తగు రోడ్లు నిర్మించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

చోడవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనాలకు మంత్రి శ్రీ పిహెచ్. వెంకటరావు మొన్న ప్రారంభోత్సవంచేశారు. ఆ గ్రామంలో సుమారు 90 మంది హరిజనులు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఏ. కాకాళ్ళరావు అధ్యక్షత వహించగా, అవనిగడ్డ సమితి అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామి ప్రసంగించారు.

నాగాయలంకలో చరఖా కేంద్రానికి ప్రారంభోత్సవం

నాగాయలంక, మే 15— నాగాయలంక గ్రామంలో చరఖా కేంద్రానికి రాష్ట్రమంత్రి శ్రీ పిహెచ్. వెంకటరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు దీన్ని కృష్ణాజిల్లా ఖాదీ గ్రామోద్యోగ సంస్థ అధ్యక్షుడు ప్రారంభించారు.

ఖాదీని ప్రోత్సహించాలని, ఇటీవల పరిశ్రమలను విరివిగా వెలకొల్పినప్పుడే గ్రామీణ పరిశ్రమలు విరివిగా వెలకొల్పినట్టు గ్రామీణ పరిశ్రమల కమిటీ సమీక్షించింది. ఇంకా అవగాహనమ గురించి కూడా తమ కమిటీ సమీక్షించింది. ఎలి నెల 22 వ తేదీన సమావేశంకావాలని కూడా ఈ కమిటీ నిర్ణయించింది.

చేనేత పరిశ్రమల దర్యాప్తు సంఘం

శ్రీ పి. ఎల్. శివరాం అధ్యక్షతన ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు. మే 15—చేనేత పరిశ్రమను ఇతోధికంగా ప్రోత్సహించడానికి, దానిని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేయడానికై రాష్ట్రప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయ సంస్థల శాఖ డైరెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం అధ్యక్షతన చేనేత పరిశ్రమ దర్యాప్తు సంఘాన్ని నియమించింది. సంఘ సభ్యులుగా శ్రీయుతులు ఎస్. వి. గిరి, పి. డి. లక్ష్మీనారాయణ (అఖిల భారత పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రటరీలు), పి. శ్రీరామ్‌భూపాల్ (చేనేత పరిశ్రమల శాఖ డైరెక్టర్), వగిరి కోటయ్య (ఎ. పి. పి. పి. కార్యదర్శి), మాదాల సోమన్న (అఖిలభారత చేనేత వస్త్రాల మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు), రామచంద్రరావు కలాడే. ఎ. వీరన్న (కాసనపల్లుడు) నియమితులయ్యారు.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంతానం కమిటీ అందజేసిన సిఫారసులను, ప్రణాళిక సంఘం నియమించిన చేనేత పరిశ్రమలు అడిగిన గ్రూప్ కుటీర పరిశ్రమల విస్తృతి వ్యవహారాలను కూడా పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యదర్శి సంస్థను కోరింది

ఈ దర్యాప్తు సంఘం ప్రథమ సమావేశం వచ్చే మొదట వారంలో జరుగుతుందని. సమావేశాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలుస్తున్నది

21 న రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం ఈ నెల 21 వ తేదీన హైదరాబాదులో గాంధీభవన్‌లో జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎన్నుకుచేసిన కనీస వేతనాల సంఘం, చేనేత పరిశ్రమల దర్యాప్తు సంఘం గురించి చర్చించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ అల్లు ఎరుకునాయుడు షష్టి పూర్తి ఉత్సవం

పాలూరు, మే 15. మాజీ శాసనసభ్యుడు స్థానిక మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ అల్లు ఎరుకునాయుడు షష్టిపూర్తి ఉత్సవం ఈనెల 8 న ఇక్కడ జరిగింది. ఈ సందర్భంలో ఎన్నికైన సహకారంగవారకు రాష్ట్రమీడియం ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ ఎరుకునాయుడుకు సమితి, మునిసిపల్ ఉపాధ్యాయులు. పాలూరు బి సంఘ సహకార సంఘం తరపున విడి విడిగా సన్మాన పత్రాలు సమర్పించారు

తరువాత రాష్ట్ర మంత్రులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ కె రాజమల్లు తదితరు ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు. శ్రీ జి. ముత్యాలరాయుడు(పాలూరు) సందేశ సమర్పణ చేశారు.

పరకు హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు జె. వీరకృష్ణం, పిహెచ్ రామిరెడ్డి, పజ్జి మార్కండేయనారాయణ ప్రభృతులు కలరు.

తొలుత శ్రీ ఎరుకు నాయుడును 116 అంగుళ పట్టు కట్టిన రిక్షాలో అసెంబ్లీకు చేసి ఆయన ఇంటివద్ద నుంచి సగౌరవంగా పురవీధులలో ఊరేగిస్తూ, ఎంచాయతీ సమితి కార్యాలయం ఆవరణలో సభాస్థలికి తీసుకొనివచ్చారు.

రైల్వే సమ్మెదార్లపై రక్షణ సిబ్బంది వత్తిడి

కార్మిక సంఘాల నాయకుని ఆరోపణ

హైదరాబాద్, మే 15— రైళ్ళ రాకపోకలు, రైల్వే పనిచేస్తున్న సిబ్బందిపై అధికారులు చేస్తున్న ప్రకటనలు రేడియో వార్తా ప్రకటనల ద్వారా జరుగుతున్న ప్రచారాలు, ప్రజల వాస్తవ అవసరాలను విన్నంగా వుండకుండా రైల్వే సమ్మె జరుపుతున్నారని చెప్పడానికి కారణమని దక్షిణ మధ్య రైల్వే కార్మికుల సంఘం (ఎఫ్ కార్యదర్శి శ్రీ బోయిలక్ష్మీనారాయణ నేడు ప్రకటన చేశారు.

సమ్మె చేస్తున్న సిబ్బంది కాలనీలకు రైల్వే రక్షణదళం వెళ్ళి వత్తిడి తెస్తే పోలీసులు వ్యవహరిస్తున్నట్టు ఆయన అన్నారు.

అనంతరం రాష్ట్ర మంత్రులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ కె రాజమల్లు తదితరు ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు. శ్రీ జి. ముత్యాలరాయుడు(పాలూరు) సందేశ సమర్పణ చేశారు.

పరకు హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు జె. వీరకృష్ణం, పిహెచ్ రామిరెడ్డి, పజ్జి మార్కండేయనారాయణ ప్రభృతులు కలరు.

తొలుత శ్రీ ఎరుకు నాయుడును 116 అంగుళ పట్టు కట్టిన రిక్షాలో అసెంబ్లీకు చేసి ఆయన ఇంటివద్ద నుంచి సగౌరవంగా పురవీధులలో ఊరేగిస్తూ, ఎంచాయతీ సమితి కార్యాలయం ఆవరణలో సభాస్థలికి తీసుకొనివచ్చారు.

అజంజాహి మిల్స్ కార్మికుల ఒప్పందం

హైదరాబాద్, మే 15— వరంగల్లు అజంజాహి మిల్లు యాజమాన్యం, కార్మికుల సంఘం మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం మిల్లు కార్మికులకు గత జనవరి నుంచి తాత్కాలిక సహాయంగా 15 రూపాయల చొప్పున చెల్లించడానికి సంస్థ యాజమాన్యం అంగీకరించారు.

వచ్చే జనవరి నెలలో ఈ విషయం గురించి పునఃసమీక్షించడానికి ఉభయులు నిర్ణయించారు. ప్రజా కార్మికులకు తాత్కాలిక సహాయంక్రింద ఇది వరకు మూడు రూపాయలు మంజూరు చేయడం జరిగింది అదనంగా 12 రూపాయలు తీసుకొనడానికి కార్మికుల సంఘం ఒప్పుకొన్నట్లు యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. సుందరిరాజ నాయుడు తెలిపారు.

ఇన్టరు రైల్వే కార్మిక నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 15—అఖిలభారత రైల్వే కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రన్, లోకోరన్నింగ్ సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. సభాపతి అరెస్టు చేసిన రైల్వే నాయకులందరిని బేషరతుగా విడుదలచేసి పరిష్కారమైన రాయబారాలు ప్రారంభించాలని నేడు ప్రధాన్యాన్ని కోరారు.

త్రిమూర్తి సభకార్యాలు తిరుప్పరంకుండంలో జాతీయ కార్యాచరణసమితి తర్వాత సమావేశమై. పనిచేయనని ఉద్యోగులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇస్టరు రైల్వే కార్మిక నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 15—అఖిలభారత రైల్వే కార్మికుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రన్, లోకోరన్నింగ్ సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. సభాపతి అరెస్టు చేసిన రైల్వే నాయకులందరిని బేషరతుగా విడుదలచేసి పరిష్కారమైన రాయబారాలు ప్రారంభించాలని నేడు ప్రధాన్యాన్ని కోరారు.

త్రిమూర్తి సభకార్యాలు తిరుప్పరంకుండంలో జాతీయ కార్యాచరణసమితి తర్వాత సమావేశమై. పనిచేయనని ఉద్యోగులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తూర్పు కోస్తాలో మత్స్య పరిశ్రమల అభివృద్ధికి ఏర్పాట్లు

స్వీడన్ అంతర్జాతీయ సంస్థ ప్రతినిధివర్గం నాయకుని వివరణ

విశాఖపట్నం. మే 15 — స్వీడన్ దేశానికి చెందిన ఒక అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రతినిధివర్గం భారతదేశ తూర్పుకోస్తాలో మత్స్య పరిశ్రమల అభివృద్ధికి అందుబాటులో వుండే అవకాశాల గురించి పరిశీలిస్తుంది.

ఎఫ్. ఎ. ఓ. సంస్థ తరపున ఈ ప్రతినిధి వర్గం భారతదేశాన్ని సందర్శిస్తున్నది.

ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ డిస్ట్యూ పి. అప్లియార్ నేడు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ బంగాళాఖాతం ప్రాంతంలో మత్స్య పరిశ్రమల అభివృద్ధికి కృషి తొడ్డవలసి వుంది. ఇక్కడ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయవలసింది మాచిన్నా వివేదిక పరిస్తామని చెప్పారు.

తూర్పు కోస్తాలో బంగాళాఖాతం ప్రాంతంలో ప్రారంభించడానికి అర్థమైన ప్రాజెక్టులను సూచించడానికి ముందు అక్కడ పనకుడు, అవకాశాలను పరిగణనలోకి తీసుకొనడం జరుగుతుందని. పన్నుకాదు బెనల ఆదాయం పెరగడానికి దోహదం చేసే వివిధ శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.

ఈ ప్రతినిధివర్గం సభ్యులు ఇదివరకే బాంబాయి, కొచిన్ ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు.

గత మూడురోజులుగా ఇక్కడివున్న ప్రతినిధివర్గం సభ్యులు విశాఖపట్టం చుట్టు ప్రక్కలవున్న పెద్దపల్లి గ్రామాలను సందర్శించి. అక్కడ సముద్ర రేవులలో వున్న పారిశ్రామాలను పరిశీలించారు. వారు నేడు కలకత్తాకు వెళ్ళారు.

శ్రీ వీరేశలింగం 125 వ జయంత్యుత్సవాలు

కరీంనగర్, మే 15—కందుకూరి వీరేశలింగం 125 వ జయంత్యుత్సవాల ఆహ్వాన కమిటీ ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వెంకటరామయ్య అధ్యక్షతన సమావేశమై జిల్లాలోని అన్ని బ్లాక్, తాలూకా ప్రధాన కార్యాలయాలలోను, జిల్లాలోని ప్రధాన పట్టణాలలోను నిర్వహించాలని నిర్ణయించారు.

కరీంనగర్ పట్టణంలో 19 వ తేదీన మున్సిపల్ టౌన్ హాలులో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

వర్గీకృత ప్రకటనలు

మెషినరీ

మోడిని కలుసుకోండి. మంచిది.హాలులో వస్త్రాపాలు పొందండి(లేత్‌లు, డ్రిల్లింగ్స్, వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్స్, గ్రైండర్స్, పేపర్స్, ప్రెస్‌షీట్స్)ప్రింటింగ్ ప్రెస్‌లు, పామిల్ మిషనులు. వేలాది మెషిన్లు దక్షిణ దేశమంతా పనిచేయుచున్నవి. 5 సంవత్సరాల గ్యారంటీ. వందలాది మెషిన్లు రెడీగా లభించును. 28/N/1 పోస్టాఫీసు వీధి. మద్రాసు-1లో వున్న షో రూము దర్శించి, సంతృప్తిచెందండి. హార్డ్‌వేర్, పారిశ్రామికులు కూడా వెంటనే లభించును.

EDUCATIONAL

రిటర్న్ ప్లవరి కాలేజి పటమట. విజయవాడ-6 తెలుగు, ఇంగ్లీషు మీడియం-సర్టిఫికేట్ మండి ఇంటర్‌వరకు మే 15 నుండి అడ్మిషన్లు ప్రారంభము. రిక్షా సౌకర్యము. హాస్టలు సౌకర్యములు కలవు. మా కాలేజీలో పని చేయుటకు దాల్వాడీ ఉపాధ్యాయులు కావలెను

బలుసు వెంకటేశ్వరరావు. వ్యవస్థాపకుడు.

చెందరు నోటీసు

Roc. No 115/74 A 1
D/ 10-5-74

దివి తాలూకా లక్ష్మీపురం గ్రామ పంచాయితీ కార్యనిర్వాహక అధికారిగా చేసి వారిచే అమలుకి పొందిన వారిచేగాని లక్ష్మీపురం పంచాయితీ ఆఫీసువద్ద ఈ క్రింది అయిటములకు వీర్లు చెందిన్లు వీక్షరించబడును.

చెందిన్లు వీక్షరించు తేదీ 24-5-74 పా॥ 4.00 గం॥వరకు.

వీర్లు చెందిన్లు తెరువబడు తేదీ 24-5-74 పా॥ 4.30 గం॥వరకు.

అయిటముల పేర్లు

1. ఈ పంచాయితీలో బోరు పంపులు దింపుటకు ఒకఅరుదు పన్నేచేయుట రు. 25/-

2. ఈ పంచాయితికి 5 (అయిదు) మ్యుల బదువుగిల రాతికోడ్డు రోలరు పన్నేచేయుట రు. 35/-

3. ఇనుపపత్రముతో చేయబడిన ప్రేమ కుర్చీలు (S పైప్ హెండ్సు)లో పన్నేచేయుట కుర్చీ 1 కి రేటు— రు. 75/-

4. ఈ పంచాయితికి 1974-75 పం॥ నకు స్టేషనరీ సామానులు పన్నేచేయుట రు. 50/-

(సం) షేక్ జాన్ అహ్మద్,
కార్యనిర్వాహక అధికారి.

ఇంధనం కొరతకు పరిష్కారమార్గం

ప్రపంచంలో పెరుగుతున్న ఇంధన సంక్షోభ పరిష్కారానికి పరమాణు ఫ్యూజన్ (సంధానపరచు) పరిష్కారం కాగలదా?

ఈ విషయంలో ఎట్టి సందేహమూ లేదని ప్రముఖ అమెరికన్ శాస్త్రజ్ఞుడు డాక్టరు హెన్రీ కె. గామ్‌బర్గ్ చెప్పారు ఇచ్చే కొంత సమయంలో ఈ ప్రక్రియలో పరిపక్వత సాధించినప్పుడు ఇరవయ్యేళ్ళ కొరకు కాకుండా కనీసం వీలైనంత త్వరగా ఆయన వక్కాణించారు.

ఈ ప్రక్రియలో పేటిని అడుగుగామ, అప్పుడుగామ విడతీస్తారు. ఆ విధంగా ఈ రెండు మూలకాలను భారీ ప్రమాణంలో కడిగి విడిగా వినియోగిస్తారు. ఉపజనిని అనారిమిత ఇంధన వనరులకు, అప్పుడనిని యాగోశంలో తీవ్ర మార్పుకు గురౌతున్న పదార్థాలను మెరుగుపరచడానికి వినియోగించవచ్చు

"దీన్ని సైన్సు కథకంగా ఇక ఏమాత్రం కాలిక సవరణలేదు ఇది శ్రమంగా కష్ట తిల్పబడిన భావన. దీని ఉపయోగానికి సమయం వచ్చింది" అని ఆయన అన్నారు.

ఇటీవల లొండాయిలో ఒక ఇంధనస్యాలో మాట్లాడుతూ డాక్టర్ గామ్‌బర్గ్ ఇంధనం పరిశోధన వివరణకు సంబంధించి అధ్యాయం గురించి పరిశీలించడం జరిగింది. వీటిలో ఉదజని ఫ్యూజన్ ద్వారా విద్యుచ్ఛక్తిని

కనీస వేతనాల చట్టం అమలుకు ప్రత్యేక డైరెక్టరేట్

రాష్ట్ర కనీస వేతనాల సంఘం చైర్మన్ సూచన

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 15— కనీస వేతనాల చట్టం, ఇంకా ఇతర చెల్లింపులను పక్షపాతంగా అమలు జరిపేందుకు రాష్ట్రంలో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ శ్రీ కె. శేషయ్యరావు సూచించారు.

మొన్న పాయంత్రం ఆయన వ్యవసాయ గోష్ఠిలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల చట్టం వంటి అభ్యుదయకరమైన కార్మిక చట్టాలను తెస్తుండగా, అమలులోకి వచ్చేటట్టుకి అవి కుంటుపడుతున్నట్టు ఫిర్యాదు చేశారు.

జాతీయ ప్రణాళికలు ఎంతగా ప్రాముఖ్యమిస్తున్నటికీ, దేశంలో వేతనాల చెల్లింపు యంత్రాంగాన్ని ఏటిపడం చేయడానికి ఇదమిత్థమైన చర్యలేవీ తమకోక పోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

కేంద్ర చట్టంక్రింద రాష్ట్రంలో కనీస వేతన పథకాలు పోరుమ ఏర్పాటు చేసినట్టు శ్రీ రావు చెప్పారు. షెడ్యూలు ఎంప్లాయిమెంట్ సంఖ్య 27కు రెట్టింపు అయిందని, 60 వేల యూనిట్లలో ఎవిచేసే వాటిగు లక్షలమంది దినికిందకు వస్తారని ఆయన చెప్పారు ఈ పరిశ్రమలలో పనిచేసే కార్మికులను దోపిడీచేసి. తక్కువ వేతనాల చెల్లింపునుంచి రక్షించేందుకు ప్రభుత్వం చట్టబద్ధమైన కనీస వేతనాన్ని నిర్ణయిస్తున్నదని శ్రీ శేషయ్యరావు వివరించారు.

వేతనాల నిర్ణయంలో లోపాలు అలా వుండగా, ఎక్కువమైనా వచ్చినపుడు కూడా దీని అమలు మరీ ఘోరంగా కుంటుపడుతున్నట్టు ఆయన ఫిర్యాదు చేశారు. కనీస వేతనాల చట్టం అమలు అనేది లేబర్ ఇన్స్పెక్టర్, ఇతర సిబ్బందికి పార్ట్‌టైమ్ ఉద్యోగంగా వున్నదని. వారికి ఇతర పనులూ అమలు వలన భారం ఎక్కువయిందని ఆయన అన్నారు.

కనీస వేతనాల అమలు కార్యక్రమంలో సమన్వయం లోపించిందని ఆయన విమర్శించారు. బాహాటాల రిజిస్ట్రేషన్, ఎక్సయిజు వేలం వున్నదుద్ధరణకు యజమానులు తమ వద్దకు వచ్చినపుడు, రవాణా అధికారులు, ఎక్సయిజు కమిషనరు మున్నగు అధికారులు వారి మంచి కనీస వేతనాల చెల్లింపు జరిపినట్లు సర్టిఫికెట్లు అడిగినట్లు శ్రీ శేషయ్యరావు సూచించారు. ఇందువల్ల కనీస వేతనాల చెల్లింపు పాధ్యమవుతుందని ఆయన అన్నారు.

కనీస వేతనాల చట్టానికి గల పరిమితులను ఆయన ప్రస్తావించి, కొత్త పరిస్థితి అమలుగా చట్టాలపై సమీక్ష జరపాలని ఆయన కోరారు. వేతనాలకు డి.ఎ. చెల్లింపులను ప్రమేయపెట్టే విషయం రాష్ట్ర కనీస వేతనాల బోర్డు ప్రభుత్వంతో ఇప్పుడు పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు. వచ్చే సమావేశంలో ఎ సమస్యను చర్చిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వ డిపార్టుమెంటులుకూడా చట్టబద్ధమైన కనీస వేతనాన్ని కార్మికులకు చెల్లించడంలేదని శ్రీ శేషయ్యరావు పేర్కొన్నారు. పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపు, ఆటవీశాఖ, పౌండ్రీలో కనీసవేతనం చెల్లించడంలేదని ఆయన విదితం చేశారు.

రెండు సంవత్సరాలుగా పోరాగ. కనీస రేట్ డిపార్టుమెంట్ ఇటీవలనే కనీస వేతనాలను అమలుజరిపి, 2.5 లక్షల రూపాయల బకాయిలుగా చెల్లించిందనిఆయన చెప్పారు.

ఒంగోలులో ఇద్దరు ఎ.ఎస్.ఎం.ల అరెస్టు

రైల్వే సిబ్బంది సమ్మె సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, మే 15—ఒంగోలులో ఇద్దరు అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లు శ్రీయుతులు ఎస్. వీరకంఠేశ్వరరావు, బి. పిరిరాజులను పోలీసులు మొన్న రాత్రి అరెస్టు చేశారు.

వీరాలలో సమ్మెలో పాల్గొంటున్న ఏడుగురు రైల్వే ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేయడంతో ప్రకాశం జిల్లాలో రైల్వే సిబ్బంది సందర్భంలో అరెస్టు అయినవారి సంఖ్య 16 కు పెరిగింది.

దిగుమిట్ట రైల్వే స్టేషన్‌లో సమ్మె చేస్తున్న ఉద్యోగులలో ఐదుగురు సమ్మె విరమించి డ్యూటీలో చేరినట్టుతెలుస్తున్నది.

ఇక్కడి సమ్మె చేస్తున్నవారి సంఖ్య 75 శాతం పెరిగినట్టు రైల్వే ఉద్యోగుల నాయకులు చెబుతున్నారు.

ఉద్యోగులు అందరు సమ్మె చేస్తున్న కారణాన స్థానిక రైల్వే సేవల అవరణ అంతా నిర్మానుష్యంగా వున్నది కొన్ని సరాసరి రైళ్ళు నడుస్తున్నాయి. సేవల్‌లో రైల్వే క్యాంటీన్ టీ దుకాణాలను మూసివేశారు.

సిబ్బంది హాజరు మరింత పెరుగుదల

హైదరాబాద్, మే 15 — రైల్వే కార్మికులు నిరవధికసమ్మె ప్రారంభించి ఎనిమిదో ఎదురోజు లైంది. విన్న దక్షిణమధ్య రైల్వే అధికారులు అనవంగా ఏడు జతల ప్యాసింజరు రైళ్ళను నడుపుతున్నారు.

జోన్‌లవి కార్యాలయాలలో సిబ్బంది హాజరు మెరుగౌతున్నదని అధికార ప్రతినిధి చెప్పగా, ఎక్కువ మంది సిబ్బంది సమ్మెలో చేరుతున్నారని ఎమన్వయ సంఘం ప్రకటించింది.

సమ్మె ప్రారంభించినప్పటి నుంచి తమ జోన్ నుంచి 16 ప్రత్యేక రైళ్ళలో మామిడికాయలు ఎగుమతి చేసినట్టు అధికారి చెప్పారు.

హిందూమహాసముద్రంలో అగ్రరాజ్యాల ఉనికి

న్యూజిలెండ్ ప్రతిపక్ష నాయకుని వ్యతిరేకత

ఢాకా, మే 15— హిందూమహాసముద్రంలో అగ్రరాజ్యాల సైనిక పాదరాలను అమలుజరుపడం అ ప్రాంతంలో సంక్షుణను ఆహ్వానించడమే కాగలదని న్యూజిలెండ్ ప్రతిపక్ష నాయకుడు జి. ఆర్. మార్షల్ మొన్న ఇక్కడ చెప్పారు.

హిందూమహాసముద్రంలో ప్రవేశానికి అన్ని అగ్రరాజ్యాలను అనుమతించాలని సింగపూర్ విదేశాంగ మంత్రి వినతాంచి రాజనీతిజ్ఞం చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దైవాధీన సమస్యల గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ మాలిక్‌తో మార్షల్ చర్చలు జరిపారు.

కరీంనగర్ కెమెరా క్లబ్‌కు డార్క్ రూమ్

కరీంనగర్, మే 15—కరీంనగర్ కెమెరా క్లబ్‌కు కనీస పాదన సంపత్తితో డార్క్ రూమ్ నిర్మించడానికి ఇటీవల ఇక్కడ జరిగిన కడ్ వ్యవస్థ సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

కరీంనగర్ జిలా హెడ్ క్వార్టర్స్ అనుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ వి. శేషగిరిరావు "మీ కెమెరా ఎలా పనిచేస్తుంది" అన్న అంశంపై ప్రవంగించారు.

ఇటీవల జరిగిన ఫొటోపోటీలో శ్రీ ఎం ఎం. ఖాన్. కె.దావులాకాలను ప్రథమ, ద్వితీయులుగా ఎన్నుకచేశారు.

క్లబ్ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. జె. దారి వందన సమర్పణ చేశారు.

గూడూరునమితి గ్రామంలో రెండు స్కూలు భవనాల ప్రారంభోత్సవం

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మే 15—గూడూరు పంచాయతీ సమితిలోని వెడితర్ల గ్రామంలో నిర్మించిన ఎలిమెంటరీ స్కూలు భవనానికి గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ బి. దానం ఈనెల ఎనిమిదవ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. గూడూరు సమితి అభివృద్ధి శ్రీ సి. వి. ఆర్. గోపాలరెడ్డి అదే గ్రామం హరిజనవాడలోని మరొక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు

తరువాత జరిగిన సభలో గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ దానం గిరిజన పిల్లల కోసం ఉద్దేశించబడిన స్పెషల్ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 27 మంది గిరిజనులకు పిడివిడిగా వంద రూపాయల చొప్పున హాట్ మెంట్ గ్రాంట్లను పంచిపెట్టారు. 13 మందికి ఇళ్ళ స్థలాల పట్టాలను కూడా పంచిపెట్టారు.

ఈ కార్యక్రమానికి గూడూరు మాజీ శాసనసభ్యుడు శ్రీ బి. రామతుంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. వెడితర్ల గ్రామపంచాయితీ సర్పంచ్ శ్రీ మోపాటి చెంగారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పి కొండిగుంట మంచి వెడితర్ల మీదుగా గల్లపలికి రోడ్డు నిర్మించాలని, తమ గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించాలని, గ్రామంలో ఆయుర్వేది ఆసుపత్రి నెలకొల్పాలని, రిజర్వు చేయబడిన అనాది భూములను భూమిలేని పేదలకు ఇవ్వాలని కోరారు.

మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, గ్రామాలు పరిశుభ్రంగా చేసుకోవాలని, పిల్లలను పాఠశాలలకు పంపాలని హరిజనులకు, గిరిజనులకు గూడూరు సబ్ కలెక్టరు శ్రీ దానం ఉపదేశించారు.

సభలో శ్రీయుతులు వి. వి. ఆర్. గోపాలరెడ్డి, వి. రామ రామతుంద్రారెడ్డి కూడా మాట్లాడారు. బి. డి. ఓ. శ్రీ రమణం వందన సమర్పణ చేశారు.

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని గెలుపొందగలరు.

బహుమతులకు 18 మొత్తంగా లభిస్తాయి.

5	4	9
10	6	2
3	8	7

మొదటిబహుమతి: ఒక రాజదూత్ మోటారు సైకిలు లేక టెలివిజన్ సెట్. 2వ బహుమతి: ఒక టేపురికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. 3వ బహుమతి: (100) టొయోటా జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వేవ్ ట్రాన్సిస్టర్ రేడియో ధర: రు. 275/-లో సగం ధర. ప్రతి కుటుంబానికు రేటింగ్‌కాలపు బహుమతి. ప్రమోటర్ల తీర్మానం వాయిస్తే నది. 3 (మూడు) నుంచి 11 (ఎదకొండు) వరకుగల అంకెలను నిలువుగా, అడంగా అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 21 (ఇరవై ఒకటి) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి ఏ పాలీ గడులను పూరించాలి. ఎంట్రీలకు సాదా కాగితము ఉపయోగించాలి. బహుమతి గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. పరిశీలనకు కొరకు 45 పైగల స్థానాలు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ: 7-6-74 పరిశీలన తేదీ: 8-6-74

DIRECTOR - WILSON AGENCIES (AJV-21)
P. O. Box No. 1214, DELHI 6.

సిల్వర్ ప్రిన్స్

చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను
సమకూర్చే బ్లేడ్



Grant.6.TL.

టెండరు నోటీసు

రెడీ స్టాకుల మంచి మిగిలివున్న 10 మెట్రిక్ టన్నుల నెయి అవ్యక్తమునకు సీలు చేసిన టెండర్లు 25-5-1974 తేదీ పా॥ గం. 4-30 లకు కొరకు చున్నవి. రేట్లు వారా కాగితముపై తెలియపర్చాలి ఎర్నెస్టుమనీ డిపాజిటుగా అక్కౌంట్స్ ఆఫీసర్, మిల్క్ పౌడరు ఫ్యాక్టరీ, విజయవాడ వారిపేర తీసికొన్న డిమాండ్ డ్రాఫ్ జతపరచి పంపాలి టెండర్లు 25-5-1974 తేదీ పా॥ గం. 4-30 లకు తెరువబడును.

టెండరు పెట్టదలచుకొన్న వారు కార్యాలయము పనిచేయు ఏరోజునైనా ఉ॥ గం 10-00 నుకు మరియు పా॥ గం 5-00 ల మధ్య స్టాకులు పరిశీలించుకొనవచ్చును. రేట్లు స్టాక్ పట్టులు తెలపకుండా తెలియపర్చ వలయును.

(సం) కె. రామకృష్ణారావు,
జనరల్ మేనేజర్,
మిల్క్ పౌడరు ఫ్యాక్టరీ, విజయవాడ-3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ ఫిషరీస్

బోట్ బిల్డింగ్ యార్డు; కాకినాడ

3 Kva. 220/230 Volts ఎ.సి జనరేటింగ్ సెట్‌తో ఈ ఆఫీసుకు విద్యుత్ సరఫరా చేయుటకు వీలు పైన టెండర్లు కోరబడుచున్నది. టెండర్లు తీసుకొనబడు తేదీ 5-6-1974 అగును తెరవబడి నది అదేరోజు మధ్యాహ్నం గం. 2-00 లకు వరకు టెండర్లు తీసుకోబడి తిరిగి మధ్యాహ్నం 2-30 లకు టెండరు తెరువబడును. వివరములుగల స్పెసిఫికేషన్లు మరియు షరతులు తోనూ టెండరు పారము ఖరీదు రు 2/- తో పాము మనీఆర్డరు ద్వారాగాని లేదా వ్యక్తిగతంగా చెల్లించిగాని పారము పొందవచ్చును.

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్
బోట్ బిల్డింగ్ యార్డ్,
కాకినాడ — 2.

రైల్వే సమ్మెకు విద్యుచ్ఛక్తి కార్మికుల హైదరాబాద్ శాఖ మద్దతు

హైదరాబాద్, మే 15— గత అదివారం ఇక్కడ జరిగిన విద్యుత్ శక్తి బోర్డు కార్మిక సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం రైల్వే ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్మిక సంఘం ఐ. ఎన్. టి. యు. సి. అనుబంధ సంస్థ.

అరెస్టయిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని, సమస్యా పరిష్కారానికి చర్చలు పునఃప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానం ఆమోదించింది.

రైల్వే ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించవలసిందిగా సమావేశం దేశంలోని అన్ని కార్మిక వర్గాలకు విజ్ఞప్తి చేసింది.

కొత్త కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో మహ్మద్ నాయీముద్దీన్ అధ్యక్షుడు, శ్రీ జగన్నాథం కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

రైళ్ళు నడపడానికి మాజీ సైనికుల సన్నద్ధత

కడప, మే 15—మాజీ సైనికుల సంఘం కడపశాఖ అధ్యక్షుడు శ్రీ పి. రామశేషయ్య ఈనెల 10 న చేసిన ఒక ప్రకటనలో రైళ్ళు నడపడానికి ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి మాజీ సైనికులు సన్నద్ధులై వున్నట్టు తెలియజేశారు.

రైల్వే సమ్మె సందర్భంగా 19 న కరీంనగర్‌లో కందుకూరి 125 వ జయంత్యుత్సవం

కరీంనగర్, మే 15—

నెల 19 న ఇక్కడ మునిసిపల్ టౌన్ హాలులో కందుకూరి వీరేశలింగం 125 వ జయంత్యుత్సవ కార్యక్రమాలు జరుగుతాయి ఈ సందర్భంలో జరిగే గోష్ఠిలో ప్రముఖ కవి, పండితులు కందుకూరి జీవనవిశేషాలు, ఆయన సేవల గురించి ప్రసంగిస్తారు.

కందుకూరి వీరేశలింగం చిత్రపటపు ఆవిష్కరణ, ఆయన నాటకాల ప్రదర్శనలుకూడా సాగుతాయి.

జిల్లా ముఖ్య పట్టణంలోను, తాలూకా కేంద్రాలలోను కందుకూరి 125 వ జయంత్యుత్సవాలు జరపడానికి ఇటీవల ఇక్కడ జరిగిన కందుకూరి వీరేశలింగం 125వ జయంతి ఉత్సవాలకు చెందిన కరీంనగర్ జిలా ఆహ్వానసంఘం సమావేశంలో నిశ్చయించారు. సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

విశాఖపట్టణం పౌరులకు శుభవార్త !

రోజుకు 30 టన్నుల కెపాసిటీగల ఐస్ ఫ్యాక్టరీ 19-5-74 న ప్రారంభించుచున్నామని తెలియపర్చుటకు సంతసించుచున్నాము.

శ్రీ విజయ ఐస్ & కోల్డ్ స్టోరేజి
ఎ-9, ఇండస్ట్రియల్ ఎస్టేట్, — విశాఖపట్టణం,
ఫోను: 2222

పంటల రక్షణకు ఉపకరణము

పవర్ స్ప్రేయర్స్ "జవాన్", 'యాస్పిబోలో', స్టెరిమిస్ట్, ఆల్‌మాన్ మరియు దాని ఒరిజనల్ స్పేర్ పార్టులు

అచ్చితమైన రిపేరీదారులు:
జె. ఐ. ఓ.—L-35, విల్లియర్స్—L-34, పీగల్—L-45 ఇంజన్లకు.

స్పేరుపార్టుల తయారీదారులు మరియు గవర్నమెంటు సప్లయిదారులు

మెస్సర్స్ యూద్ ఆటో వెంచర్
62-సోమవార్ పేట, పూనా - 411011 (మహారాష్ట్ర)

ఆకాశవాణి

శుక్రవారం, మె 17

విజయవాడ

ఉ॥ 6.05 భక్తిరంజని. 7.25 సుప్రభాతం సంగీత. 7.45 సంగీత శిక్షణ(జూనియర్లకు) 8.20 హైదరాబాద్ వలె. 11.45 చిత్రతరంగిణి. 12.05 మహమ్మద్ కాసింసాహెబ్ క్లారినెట్ 1.30 తరంగిణి సుందరి శ్రీలక్ష్మి కార్యక్రమము. 2.10 చిత్రతరంగిణి. పా॥ 7.4 యువవాణి. 8.00 నడుస్తున్న చరిత్ర. 8.1 పురవేదిక. 9.15 చిత్రతరంగిణి. 9.30 దాసరి కృష్ణమూర్తి, ఎన్.వి.హెచ్. కృష్ణ మాదాడ్యులు: వయోలిన్, మల్లపూడి శ్రీరామమూర్తి: మృదంగం.

హైదరాబాద్—ఎ

ఉ॥7.25 చిత్రసీమ. 7.45 సంగీతమంజరి వోలేటి వెంకటేశ్వర్లు. 8.20 కాంతాసుప్రభాతం. పా॥6.30 మందారమాల. 7.4 చిత్రసీమ. 8.00 నడుస్తున్న చరిత్ర. 8.45 మధుర స్మృతులు. 9.15 చిత్రసీమ.

మద్రాసు—ఎ

ఉ॥ 6.35 గాంధిజంబలి. 7.25 మెలిశై 7.45 గౌరి శుభస్వామి. 9.04 చిత్రగానం. మ॥ 12.04 ఎన్. రంగనాథ్. 12.50 సంగీతమంజరి. 1.30 బన్‌రొట్టి ఎ. ఆర్. పెరుమాళ్: నాదస్వరం. 2.30 టి.కె.గోవిందరావు. పా॥ 8.04 నాటిక. 9.15 ఇన్సైశై. 9.30 సంగీతోపన్యాసం. 10.30 బడేగులాం అలీఖాన్: గాత్రం.

మద్రాసు—బి

ఉ॥ 7.45 కాదా కృష్ణంగస్తోత్రం: పి. పి. శ్రీనివాస్. పా॥ 4.15 అదుల పమీక్ష. 6.30 గానవంహరి ఫిల్మ్ సంగీతం. 8.05 ప్రవంగం హిందీ ఎమ్. సత్యనారాయణ. 8.30 ఇన్సైశై తర్. మదురం, ఆర్. కమల. 9.30 హార్మోనీ సంగీతం.



Printed & Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.